జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 10 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 215 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:04 PM. దిన ఆనందాది యోగము : ఛత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మొక్కజొన్న పంటకు మద్దతు ధర

### ప్రభుత్వమే సేకరించాలని నిర్ణయం

హైదరాబాద్,అక్టోబర్9(ప్రజాజ్యోతి): తెలంగాణలో మొక్కజొన్న రైతులకు శుభవార్త. మొక్కజొన్న పంటను మద్దతు ధరకు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం రైతుల్లో

మిగతా1 2లో..

## బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోలపై ఆంక్షలు

### కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ,అక్టోబర్9(ప్రజాజ్యోతి): బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోల వినియోగంపైన ఎలక్షన్ కమిషన్ తాజాగా ఆంక్షలు విధించింది. అభ్యర్థులు తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఏఐ వీడియోలతో ఎలాంటి ప్రచారం

మిగతా 2లో..

# జీవో 9పై స్టే

## స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

### బీసీ రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే

- నోటిఫికేషన్‌పైనా స్టే విధిస్తూ ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్‌తో కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఏజీ
- గవర్నర్ సంతకం చేయకుంటే చట్టం అయినట్లే
- 57.6శాతం ఉన్న జనాభాకు 42 శాతం రిజర్వేషన్లు
- తమిళనాడు ఘటనలను ఉదాహరించిన ఏజీ



హైదరాబాద్,అక్టోబర్9(ప్రజాజ్యోతి): తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మాసనం.. ప్రభుత్వం తరపు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు

మిగతా 2లో..

## నోటికాడ ముద్ద లాగేసుకున్నారు

- నోటిఫికేషన్ ఇచ్చాక స్టే ఎలా ఇస్తారు?
- సుప్రీం తీర్పును పట్టించుకోని హైకోర్టు
- రిజర్వేషన్లపై సీఎం రేవంత్ స్పష్టం చేయాలి
- లేకుంటే తెలంగాణ బంద్‌తో సత్తాచాటుతాం
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య
- హైకోర్టు వద్ద బీసీ సంఘాల నేతల ఆందోళన
- సీఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు

హైదరాబాద్,అక్టోబర్9(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించడంపై బిజెపి రాజ్యసభ సభ్యుడు,.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

మిగతా 2లో..



## బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు మోడీ స్వాగతం

### ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్మార్టర్ వ్యాఖ్యలు

### భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు

ముంబై,అక్టోబర్9(ప్రజాజ్యోతి): రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ-స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలిసికట్టుగా అని రాసుకొచ్చారు. జులైలో భారత్-బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని

మిగతా 12లో..

## గట్టిగా యత్నించాం

- హైకోర్టు తీర్పు పరిశీలించాక తదుపరి కార్యాచరణ
- బీఆర్ఎస్, బిజెపిలవి రాజకీయ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ధి లేదు: పీసీసీ చీఫ్

హైదరాబాద్,అక్టోబర్9(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్‌ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు

మిగతా 2లో..

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలు

- బీసీ రిజర్వేషన్లపై కేటీఆర్ విమర్శలు
- ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం డ్రామాలు
- 55ఏళ్లు అధికారంలో ఉన్నా బీసీలకు మొండిచేయి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపాటు

హైదరాబాద్,అక్టోబర్9(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ప్రదర్శించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేటీఆర్ ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పేర్కొన్నారు, ఇన్నాళ్లపాటు అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీను నిర్ధారించకుండా నిలిపి, రేవంత్ రెడ్డి బీసీలను దారుణంగా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ ప్రకారం, కాంగ్రెస్ పార్టీ న్యాయస్థానంలో నిలబడని జీఓ ద్వారా బీసీలకు హామీ ఇచ్చినట్లు మభ్యపెట్టింది. కేంద్ర ప్రభుత్వంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచిన నేపథ్యంలో, ఎన్నికల సమీపంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసంని హైకోర్టు ఆపింది. కేటీఆర్ చెప్పారు,

మిగతా 2లో..

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిపివేత

- రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- హైకోర్టు స్టే దృష్ట్యా స్థానిక ఎన్నికలకు ఈసీ బ్రేక్
- ఉదయం నోటిఫికేషన్.. సాయంత్రం నిలిపివేత
- మొదటి విడతలో 292 జెడ్పీటీసీ స్థానాలకు..
- 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు

హైదరాబాద్,అక్టోబర్9(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. హై కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల పక్రియ ఆపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

మిగతా 2లో..



## ఇజ్రాయెల్, హమాస్ శాంతి ఒప్పందం

- ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి
- ట్రంప్ చొరవను స్వాగతించిన మోడీ

న్యూఢిల్లీ,అక్టోబర్9(ప్రజాజ్యోతి): గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంపడుతోందన్నారు. బందీలను విడుదల చేయడం, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సాయం అందేలా చూడటం వల్ల శాశ్వత శాంతికి బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.

మిగతా 12లో..

## జూబ్లీహిల్స్‌పై బీజేపీలో బొంతు పేరు

### ఎంపి అర్వింద్ కీలక ప్రతిపాదన!!

### ఎంపి అర్వింద్ వ్యాఖ్యలపై బొంతు స్పందన

### తాను బీజేపీతో టచ్‌లోలేనని స్పష్టీకరణ

హైదరాబాద్,అక్టోబర్9(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిపై బీజేపీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్ పేరును తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావుకు

మిగతా 12లో..

## 2లక్షల లంచం డిమాండ్‌తో దొరికిపోయిన తాసిల్దార్

నల్లగొండ,అక్టోబర్9(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా చిట్యాల మండల తహసీల్దార్ కృష్ణ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. గుండ్రంపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమికి సంబంధించన మ్యూటేషన్ కోసం రూ.2లక్షలు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. తహసీల్ కార్యాలయంలో వ్యూహం ప్రకారం

మిగతా 12లో..

## రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

- దశలవారీగా పనులు వేగవంతం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రూ.10,986 కోట్లతో మొదటి దశ
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్9(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్ల నిర్మాణ పక్రియలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రోడ్ల రూపకల్పనలో ట్రాఫిక్ సర్వేలను పరిగణనలోకి తీసుకోవాలని, రోడ్లు ఎక్కువగా ఉపయోగించే ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. హ్యామ్ ప్రాజెక్ట్ మొదటి దశకు సంబంధించిన టెండర్లను అతి త్వరలో పిలవాలని సంబంధిత అధికారులను

మిగతా 12లో..



## సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

- బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం
- మహిళలకు ఉచితబస్సు.. మగాళ్లపై ఛార్జీల భారం
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- బస్‌భవన్ వద్ద బీఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి కేటీఆర్ వినతిపత్రం

హైదరాబాద్,అక్టోబర్9(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని

మిగతా 12లో..

# సంపాదకీయం

## సంక్షామ హాస్టళ్ల తీరు మారేదెప్పుడు?

సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఒట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్ర తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్ల ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్ల బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లలో అభివృద్ధి చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తేమన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్తూర్బా ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించిన రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారంటు పిల్లల తరఫున కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్నారు.విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా? ఎటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? అన్నదానికి సమాధానం లేదు.పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్వో సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో లేకపోవడమే విద్యార్థుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతేలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా? మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ ంద్రబాబు ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజస మేనా? ఆర్థిక, సామాజిక అంతరాలను అతిశంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి. ప్రభుత్వాలు కూడా ఇకనైనా కళ్లు తెరచి ఎంతోకొంత మధ్య పెట్టే పనులు మానుకోవాలి. స్కూళ్లను బలోపేతం చేసే యత్నాలు ముమ్మరం చేయాలి. నిధులు కేటాయించాలి. అప్పుడే భావితరం ఆరోగ్యవంతంగా చదువుకుని సమాజంలోకి అడుగుపెట్టగలదు.

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలు

మొదటిపేజీ తరువాయి..



కాంగ్రెస్ పార్టీ తనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కోలేక, ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ ప్రయోజనానికి వాడుకుంది. ఈ విధానం ద్వారా బీసీ లకు చెల్లించాల్సిన హక్కులు దుర్వినియోగం అయ్యాయని ఆయన దృష్టి సారించారు. కనీసం ప్రజా వ్యతిరేక ఎదుర్కోవలసిన పరిస్థితిని సృష్టించిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిన గుణపాఠాన్ని తప్పనిసరిగా ఎదుర్కోవాల్సి ఉంటుంది అని కేటీఆర్ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల చర్చను మళ్లీ చురకగా వేశాయి, ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీ వర్గాలు , బీసీ సమూహాల్లో గుండెపోటును రేకెత్తిస్తున్నాయి. ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. 55 ఏళ్ల కేంద్రంలో అధికారంలో ఉ ంది కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అంటూ ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మా కాంగ్రెస్ నేతలు జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాడాలని హితవు పలికారు. కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ధి పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారు తప్పా.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని.. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో జారీ చేసి కొత్త నాటకానికి తెరతీశారని.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారన్నారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడాలని చెప్పారు. పార్లమెంట్‌లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చాలి.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాన్ని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలని.. ద్రుష పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుందని.. ఢిల్లీని నిలదీస్తుందన్నారు.

# జీజీ 9పై స్టే

మొదటిపేజీ తరువాయి..

చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను



ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉ ండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. గవర్నర్ బిల్లును పాస్ చేయకుంటే చట్టంగా మారినట్టేనని అడ్వకేట్ జనర్ సుదర్శన్ రెడ్డి ధర్మాసనం ముందు వాదించారు. ఇందుకు తమిళనాడు ఉదాహరణను ఆయన చూపారు. బీసీ కుల గణనపై అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని.. స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని చెప్పారు. ఈ సర్వేపై ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని.. బీసీ జనభా 57.6 శాతం ఉన్నారంటే ఎవరూ కాదనడం లేదని.. 57.6 శాతం జనాభా ఉన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏజీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందని, రాజకీయ వెనుకబాటుతనం ఉ ందని అసెంబ్లీ గుర్తించి తీర్మానం చేసిందని.. గ్రామీణ, పట్టణ సంస్థల్లో బీసీలకు 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయం తీసుకుందన్నారు. గడువులోగా గవర్నర్ ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని.. తమిళనాడు ప్రభుత్వం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నోటిఫై చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందని.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల కోరిక అని.. దాన్ని అసెంబ్లీ ఆమోదించిందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగిందని.. సర్వేలో అన్ని కులాల లెక్కలు తేలాయన్నారు. బీసీ సబ్ కేటగిరిల వారీగా వివరాలు సర్వేలో తేలాయన్నారు. సర్వేలో అగ్రవర్ణాల లెక్కలు బయటకు వచ్చాయన్నారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే.. అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉంది. ఇది రాష్ట్ర ప్రజల కోరిక. దాన్ని అసెంబ్లీ ఆమోదించింది.శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగింది. సర్వేలో అన్ని కులాల లెక్కలు తెలిశాయి. బీసీల్లోని సబ్ కేటగిరీల వారీగా వివరాలు సర్వేలో తేలాయి. అగ్రవర్ణాల లెక్కలు కూడా బయటకు వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారు. అది తప్పని ఏజీ పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రతులను ధర్మాసనం ముందుంచారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత న్యాయస్థానాల జోక్యం ఉండబోదని వాదించారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.మరో న్యాయవాది రవివర్మ తన వాదనలు వినిపిస్తూ... రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ

# నిలిపివేత

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలపై జారీ చేసిన గెజిట్‌ను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాలు అందిన వెంటనే ఎన్నికల పక్రియను నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ గెజిట్ విడుదల చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వచ్చిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా తాత్కాలికంగా రద్దు అయ్యింది. ఎన్నికల పక్రియను కొనసాగించాలా లేదా అన్నదానిపై హైకోర్టు తుది ఆదేశాల తర్వాతే నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వేళ ఊపందుకున్న రాజకీయ వాతావరణం కొంత శాంతించింది.



కాగా.. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల మొదటి విడత జెడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు రిటర్నింగ్ అధికారులు. నేటి నుంచి ఈనెల 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో రెండు విడతలుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 31 జిల్లాల్లో 58 రెవెన్యూ డివిజన్లు, 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్‌లను స్వీకరించనున్నారు. నామినేషన్‌లు వేసే అభ్యర్థులు కొంత మేర డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. జెడ్పీటీసీ జనరల్ అభ్యర్థి రూ.5000, రిజర్వేషన్ అభ్యర్థి రూ.2,500 డిపాజిట్ చేయాల్సి ఉండగా.. ఎంపీటీసీ నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థి రూ.2,500, రిజర్వేషన్ అభ్యర్థి రూ.1,250 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈనెల 23న పోలింగ్ జరుగనుండగా... నవంబర్ 11న కౌంటింగ్ జరుగనుంది. తొలి విడతలో సిద్ధిపేట జిల్లాలోని సిద్ధిపేట, హుస్నాబాద్, గజ్వేల్ డివిజన్ పరిధిలోని 15 జెడ్పీటీసీ, 125 ఎంపీటీసీ స్థానాలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లో జెడ్పీటీసీ నామినేషన్లను స్వీకరించ నుండగా.. ఎంపీటీసీ స్థానాలకు క్లస్టర్ స్థాయిలో నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో తొలి విడతలో జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లలోని 12 జెడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు అధికారులు. మెదక్ జిల్లాలో మెదక్ డివిజన్ పరిధిలోని 10 జెడ్పీటీసీ, 99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ జరుగనుంది.తెలంగాణలో మొదటి విడత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి విడత నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారులు జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మొదటి విడతలో 292 జడ్పీటీసీ, 2,964 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గత నెల 29న రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఐదు దశల్లో ఎలక్షన్స్ నిర్వహించన్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు– తొలివిడతలో నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9 కాగా, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 15, ఎన్నికల తేదీ– అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు– నవంబర్ 11గా నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలి విడత ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తొలి విడతలో 292 జడ్‌పిటిసిలు, 2964 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి రెండు దశల్లో ఎంపిటిసి, జెడ్‌పిటిసి, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపిటిసి, జెడ్‌పిటిసిలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతారు. నవంబర్ 11న ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఓట్ల లెక్కింపు జరుగనుంది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపిటిసి, 565 జెడ్‌పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తారు.

# నోటికాడ ముద్ద లాగేసుకున్నారు

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. ఈ సందర్భంగా హైకోర్టు వద్ద ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు..బీసీల నోటికాడ ముద్దను ఆపారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యలతో అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్పందన చూశాక బంద్‌కు పిలుపునిస్తామని పేర్కొన్నారు. కొంతమంది బీసీలకు పదవులు వస్తుంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆర్.కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రంలోగా స్పందించక పోతే తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల పక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. నిన్నటి నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉండేదన్నారు. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రంలోగా ప్రభుత్వం స్పందన ఏంటో చూస్తాం. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి రాష్ట్రాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. సాయంత్రంలోగా ప్రకటించాలి. లేదంటే పెద్ద ఎత్తున బంద్ నిర్వహిస్తాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది. ఏం తమాషాగా ఉందా..? బీసీలంటే అంత చులకనగా ఉందా..? ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. రేపట్నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించడంతో హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠాయించారు.

సీఎం డౌన్ డౌన్ అంటూ కోర్టు వద్ద బీసీ సంఘాలు నేతలు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్లే బీసీలకు అన్యాయం జరిగింది అని బీసీ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీలకు పదవులు వస్తుంటే అగ్రకులస్తులు ఓర్వలేకపోతున్నారు అని వారు మండిపడ్డారు. బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రి పదవులు మొత్తం అగ్రవర్ణాలకే. కనీసం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులైనా బీసీలకు దక్కొద్దా..? అని ప్రభుత్వాన్ని బీసీ నేతలు నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. జీవో అమలును నిలిపివేస్తూ కోర్టు మధ్యంతర ఉ త్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు 2 వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు కోర్టు వాయిదా వేసింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై రెండు రోజుల పాటు హైకోర్టులో సుధీర్ఘ విచారణ కొనసాగిన సంగతి తెలిసిందే. ఏజీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ బీసీ జనగణన నిర్వహించాలనే నిర్ణయం తీసుకుందని తెలిపారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీల జనాభా 57.6 శాతం ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఏజీ తెలిపారు. ఈ తీర్మానం సామాజిక న్యాయం దిశగా ముఖ్యమైన అడుగని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం తెలపకపోయినా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అది చట్టబద్ధమైనదే అని ఏజీ పేర్కొన్నారు.

# మొక్కజొన్న పంటకు మద్దతు ధర

మొదటిపేజీ తరువాయి..

ఆనందాన్ని నింపింది. మొక్కజొన్న పంట సేకరణ అంశంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. రైతుల సమస్యలను వివరించి, మద్దతు ధరకు కొనుగోళ్లను ప్రారంభించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కూడా కేంద్రం సహకారం లేకుండానే సుమారు 160 కోట్ల వ్యయంతో మొక్కజొన్న, జొన్న పంటలను మద్దతు ధరకు సేకరించింది. రైతులను నష్టాల నుండి రక్షించేందుకు ఇదే విధానాన్ని ఈసారి కూడా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెసర, మినుము, సోయా చిక్కుడు, కంది, వేరుశనగ వంటి పంటలను సేకరించడంలో కేంద్ర ప్రభుత్వం 25శాతం సీలింగ్ విధించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆ పరిమితిని మించి పంటల సేకరణ కొనసాగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని మరోసారి కోరింది.. కేవలం మద్దతు ధర ప్రకటించి వదిలేయడం కాకుండా, మొక్కజొన్న, జొన్న పంటల కొనుగోలుకు రాష్ట్రానికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే, మిగతా పంటలపై ఉన్న 25 శాతం సీలింగ్‌ను పూర్తిగా ఎత్తివేయాలని కూడా రాష్ట్రం కోరింది. రైతుల ఆదాయాన్ని రక్షించడానికి, పంటలకు న్యాయమైన ధరలు లభించేలా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.

# బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోలపై ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి..

చేయకూడదని స్పష్టం చేసింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో, న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా ఈ చర్య తీసుకున్నట్టు చెప్పింది. కృత్రిమ మేధ దుర్వినియోగం కాకూడదని పేర్కొంది. ఏఐతో తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి చర్యలకూ దూరంగా ఉండాలని పేర్కొంది. ఇతర సందర్భాల్లో ఏఐ వాడిన సమయంలో ఈ విషయాన్ని ఆయా డిజిటల్ కంటెంట్‌పై కనబడేలా చూపించాలని కూడా ఎన్నికల సంఘం పేర్కొంది. సోషల్ మీడియాపై దృష్టి పెట్టేందుకు ఇప్పటికే ఈసీ పలు చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉ ల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈసీ తాజా ప్రకటనతో ఏఐ వీడియోలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో(ఎమ్‌సీసీ) పరిధిలోకి వచ్చాయి. దీంతో, ఏఐకి సంబంధించిన నిబంధనలకు అన్ని పార్టీలు కచ్చితంగా కట్టుబడి ఉండాలి. ఎమ్‌సీసీ ప్రకారం, ఇతర పార్టీల ప్రోగ్రామ్‌లు, విధానాలపైనే రాజకీయ కామెంట్స్‌ను పరిమితం కావాలి. వ్యక్తిగత జీవితాలు, ప్రజాజీవితంతో నిమిత్తం లేని అంశాలను ప్రచారంలో వినియోగించకూడదు. వాస్తవాలను వక్రీకరించడం, తప్పుడు ఆరోపణలు గుప్పించడం కూడా చేయకూడదు. నవంబర్ 6 – 11 తేదీ మధ్య బిహార్ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించనున్నారు. నవంబర్ 14న తుది ఫలితాలను విడుదల చేస్తారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో సుమారు 8.5 లక్షల మంది ప్రభుత్వ సిబ్బంది పాల్గొననున్నారు.

# గట్టిగా యత్నించాం

మొదటిపేజీ తరువాయి..

కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు



న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు. గవర్నర్ బిల్లును మూడు నెలలు ఆపి ఉంచినా, నిర్ణయం తీసుకోకపోతే అది చట్టంగా మారినట్టే. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుదనమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయస్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారని అంటూ ఆయన ఎద్దేవా చేశారు. బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మరోమారు చర్చించి ముందుకు వెళతామని అన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ప్రతినిధి అక్టోబర్ 9 ప్రజాజ్యోతి :** జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా మహమ్మద్ లతీఫ్



**మంచిర్యాల, 9, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా మంచిర్యాలకు చెందిన మహమ్మద్ లతీఫ్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న నియమించారు ఈ సందర్భంగా మహమ్మద్ లతీఫ్ చెందిన మహమ్మద్ లతీఫ్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్నకు, రాష్ట్ర కార్యవర్గానికి, ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా నియమించేందుకు ప్రతిపాదన పంపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ఇంచార్జీ మహేష్ వర్మకు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఆకుల మనోజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన ఈ బాధ్యతలను నిజాయితీగా నిర్వహిస్తూ, ప్రజలను చైతన్యం చేస్తూ.. మన తెలంగాణ రాజ్యాధికార పార్టీ కి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కి మంచి పేరు తీసుకువస్తానని మహమ్మద్ లతీఫ్ తెలిపారు.

## మంచిర్యాలలో బిఎస్పి వ్యవస్థాపకులు కాన్షిరాం జయంతి సందర్భంగా సెమినార్



**మంచిర్యాల, 9, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల లో బిఎస్పి వ్యవస్థాపకులు కాన్షిరాం జయంతి సందర్భంగా బీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం సెమినార్ ను నిర్వహించారు .మంచిర్యాల జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహానేత కాన్షీరాం జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించిన ప్రత్యేక సెమినార కార్యక్రమానికి బిఎస్పి రాష్ట్ర మాజీ జోనల్ కో ఆర్డినేటర్ కత్తుల కాన్షీరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, "మహానేత కాన్షీరామ్ బహుజనుల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని, ఆయన సిద్ధాంతాలు సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు మార్గదర్శకాలు" అన్నారు. జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ఇందులో పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా నాయకులు బూడిద మల్లేష్, చెన్నూర్ నియోజకవర్గం నాయకులు ఎం డి మాతిన్ ఖాన్, మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, మందమర్రి మండలం అధ్యక్షులు ఎస్ కే రహీం బాబా, తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం ప్రకటించిన మున్సిపల్ కమిషనర్ రాజలింగు



**మందమర్రి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** మందమర్రి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ప్రహ్లాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజలింగం మాట్లాడుతు మున్సిపల్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించి మున్సిపల్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందేందుకు ప్రహ్లాద్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. 2009లో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జీతాల సాధనలో ఆయన చూపిన నిబద్ధత పోరాట స్ఫూర్తి తన సహుద్యోగుల పట్ల అనురాగం ఆప్యాయత ఎల్లప్పుడూ తమకు స్ఫూర్తిగా ఉంటుందని అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన ప్రహ్లాద్ సేవలను తలచుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏం. సుమతి, రెవిన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఈ. వసంత్, సీనియర్ అసిస్టెంట్లు ఏ రాణి, ఈ. రాజేశ్వరి, జూనియర్ అసిస్టెంట్ పున్నమి చందర్, విమల రాణి, జూనియర్ అకౌంటెంట్, వెంకటేష్, శ్రీకర్, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్ సీర్స్ అన్నం సాయి నిఖిల్, ఎం. మనోజ్ కుమార్, భుఖ్య రాజ్ కుమార్, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ. రఘురాం పాల్గొన్నారు.

# ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల్లో పాల్గొన్న భారత పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ






**మంచిర్యాల, 9, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** ఐక్యరాజ్యసమితిలో ప్రాతినిధ్యం వహించడం తనకు గర్వకారణం అని పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ అన్నారు .భారత పార్లమెంట్ సభ్యుడు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ న్యూయార్క్‌లో జరుగుతున్న 80వ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (యుఎన్జిఏ) లో భారత ప్రతినిధి బృందంలో భాగంగా పాల్గొన్నారు. ఈ ప్రతినిధి బృందం, సీనియర్ పార్లమెంటరీ నేతల నేతృత్వంలో, భారత శాశ్వత మిషన్ వద్ద వివిధ అంతర్జాతీయ సమావేశాలు, ద్వైపాక్షిక చర్చలు, మరియు థీమ్ ఆధారిత చర్చల్లో పాల్గొంటుంది. వంశీకృష్ణ పాల్గొనడం ద్వారా, ప్రపంచ వేదికపై భారత ప్రజాస్వామ్య విలువలు, సంభాషణ, సమానత్వం, సహకార భావనలను ప్రతిబింబిస్తున్నట్టు తెలియజేస్తున్నది. ఈ సమావేశాల్లో ప్రధానంగా పలు అంశాలపై చర్చలు జరగనున్నాయి. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, పేదరిక నిర్మూలన, వాతావరణ మార్పు, శుద్ధ శక్తి వనరుల సమాన ప్రాప్తి, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి. ప్రపంచ శాంతి, భద్రత అలాగే దక్షిణ సహకారం లాంటివి ఉన్నాయి. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ, భారతదేశం తరపున మన దేశం శాంతి, సమానత్వం, విద్య, మరియు స్థిరమైన అభివృద్ధి పట్ల అంకితభావంతో ఉంది. 'వన్ వరల్డ్-వన్ ఫ్యామిలీ-వన్ నేచర్ ' అనే దృక్పథంతో భారతదేశం ప్రపంచ ఐక్యతకు కట్టుబడి ఉందని అన్నారు.దశాబ్ద కాలం తర్వాత భారత పార్లమెంట్ నుండి మల్టీ-పార్టీ ప్రతినిధి బృందం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల్లో పాల్గొనడం చారిత్రాత్మక పరిణామంగా భావించబడుతోంది. ఇది భారత ప్రజాస్వామ్య బలాన్ని, తెలంగాణ ప్రజల గర్వాన్ని, మరియు పెద్దపల్లి ప్రతినిధి పాత్రను అంతర్జాతీయ వేదికపై చాటిచెప్పిందని చెప్ప వచ్చు.

# ఇబ్బందులు ఎదురైతే షీ టీంను సంప్రదించాలి

– మహిళల భద్రత మరియు రక్షణకి షీ టీమ్స్ తో మరింత భరోసా – పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,



**మంచిర్యాల, 9, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మహిళల భద్రత మరియు రక్షణకి షీ టీమ్స్‌తో మరింత భరోసా అని ఇబ్బందులు ఎదురైతే షీ టీంను సంప్రదించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,గురువారం సూచించారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని మహిళలు, బాలికలు, విద్యార్థిని విద్యార్థుల భద్రతే షీ టీం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో, స్కూల్స్ , కాలేజీ లలో ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,పోక్సో, గుడ్ టచ్ బ్యాడ్ టచ్,ఆత్మహత్యలు,డ్రగ్స్ ,బాల్య వివాహాలు,వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డయాల్ 100, టి %--%సేఫ్ యాప్ మహిళ భద్రత, రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, క్యు ఆర్, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని , మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే వారు, సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. మహిళలు, బాలికలు, విద్యార్థులు షీటీం సేవలను ఉపయోగించుకోవాలని , ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన, అసభ్య కరంగా ప్రవర్తించిన, మాట్లాడిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీటీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీటీమ్ నెంబర్ 8712659386, మంచిర్యాల జోన్ షీటీమ్ నెంబర్ 8712659386 కు కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు. సెప్టెంబర్ నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ కి మొత్తం 66 పిర్యాదులు రావడం జరిగిందని , వీటిలో 06 ఫిర్యాదులు నేరుగా షీటీమ్స్ రామగుండం కార్యాలయాలకు (పెద్దపల్లి జిల్లా అండ్ మంచిర్యాల జిల్లా షీ టీమ్స్) అందాయన్నారు.

01 ఫిర్యాదు వాట్సాప్ నంబర్ ద్వారా అందిందని, 59 కేసులు (రెడ్ హ్యాండెడ్‌గా) పట్టుబడ్డాయన్నారు. (మొత్తం ఫిర్యాదులు – 07, రెడ్ హ్యాండెడ్ కేసులు – 59). 7 ఫిర్యాదుల్లో ః ఈ –పెట్టీ కేసులు: 01, కౌన్సెలింగ్ చేసినవి 04, సంబందింత పోలీస్ స్టేషన్‌కి రిఫర్ చేసినవి 01, తదుపరి విచారణలో ఉన్నవి 01 అని వివరించారు. షీటీమ్స్ మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో పబ్లిక్ ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డే కాయ్ ఆపరేషన్స్ నిర్వహించాయని, ఈ ఆపరేషన్ లో మొత్తం 59 మందినీ (రెడ్ హ్యాండెడ్‌గా) పట్టుకుని, ఈ –పెట్టీ కేసులు నమోదు చేసి, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ చేసి హెచ్చరించి పంపించడం జరిగిందన్నారు .ఈ 59 రెడ్ హ్యాండెడ్ కేసుల్లో ః ఇ –పెట్టీ కేసులు 10 నమోదు కాగా కౌన్సెలింగ్ చేసినవి 6, హెచ్చరించి విడిచిన కేసులు 43 అని తెలిపారు. షీ టీమ్స్ సెప్టెంబర్–2025 నెల లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు మంచిర్యాల జోన్ పరిధిలో 20, పెద్దపల్లి జోన్ పరిధిలో 20, మొత్తం 40 అని, షీ టీమ్స్ సెప్టెంబర్–2025లో సందర్శించిన హాట్‌స్పాట్లు మంచిర్యాల జోన్ పరిధిలో 96, పెద్దపల్లి జోన్ పరిధిలో 87, మొత్తం 183 అని తెలిపారు .

# సింగరేణి కార్మికుల హక్కులు సాధించడమే తమ యూనియన్ ఏకైక లక్ష్యం

– ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు



**మంచిర్యాల, 9, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి కార్మికుల హక్కులు సాధించడమే తమ యూనియన్ ఏకైక లక్ష్యమని ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఇంచార్జ్ జెట్టి శంకర్రావు స్పష్టం చేశారు . ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాలతో గురువారం శ్రీరాంపూర్ ఏరియ లోని ఐకే – 1ఏ గని, ఐకే ఓపెన్ కాస్ట్ లలో సింగరేణి కాలరీస్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ఆద్వర్యం లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐకే – 1ఏ గని పిట్ కార్యదర్శి ఎంబడి భీమయ్య, ఐకే ఓపెన్ కాస్ట్ పిట్ కార్యదర్శి మధులు పిట్ కమిటీ నాయకులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెట్టి శంకర్రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, బి. జనక్ ప్రసాద్ కృషిని కార్మికులకు వివరించారు. సింగరేణిలో పరిష్కారంకాని సమస్యల పరిష్కారానికి ప్రణాళికతో ముందుకు వెళుతున్నమని ,గుర్తింపు సంఘం కార్మికుల కోసం చేసింది శూన్యమని ఆరోపించారు. వారి నిర్లక్ష్యంతోనే సింగరేణిలో అనేక సమస్యలు పెరుక పోయాయాన్నారు. సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం ఐఎన్టియుసి కృషితోనే సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. ఈ రెండు గనుల ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, మహిళా ఉద్యోగినిలు పెద్దఎత్తున పాల్గొని, యూనియన్‌కు స్వచ్ఛందంగా సభ్యులుగా చేరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగే స్వామి, తిరుపతి రాజు, ఏరియా సెక్రటరీ నాయకులు రాంచందర్ నాయక్, పెట్టెం శ్రీనివాస్, బొద్దున మల్లేష్, పోగు సత్తయ్య, అశోక్, జాకిర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

కడెం మండలాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**ఖానాపూర్ అక్టోబర్ 9(ప్రజాజ్యోతి) :** జిల్లాలో జరుగుతున్న మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. ఖానాపూర్ నియోజకవర్గంలో గురువారం కడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థులకు సకాలంలో సమాచారం అందించేందుకు హెల్ప్‌డెస్క్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ దాఖలు ప్రక్రియలో అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రతి రోజు స్వీకరించిన పత్రాలను భద్రపరచి, సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నామినేషన్లపై రోజువారీ నివేదికలను కలెక్టరేట్‌కు పంపాలని సూచించారు. ఈ పరిశీలనలో జెడ్పీ సీఈవో గోవింద్, డిఆర్డీవో విజయలక్ష్మి, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీఓ అరుణతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల వివరాలను ఎస్ఎస్‌సి వెబ్సైట్లో సరి చేసుకోవాలి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9, (ప్రజాజ్యోతి) :** యుడైస్ ప్లస్‌లోని పదవ తరగతి విద్యార్థుల వివరాలు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలంగాణ వెబ్సైట్లో ఉంచడం జరిగిందని వాటిని సరి చేసుకోవాలని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న కోరారు . జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ ఎస్ ఎస్ సి ఐడి, పాస్వర్డ్ ద్వారా వెబ్సైట్లో లాగిన్ కావాలని సూచించారు. వెబ్సైట్లో గల వివరాలను హెచ్ఎం లు తమ పాఠశాల అడ్మిషన్ రిజిస్టర్ ప్రకారం సరి చూసుకోవాలని తెలిపారు. ఏవైనా తప్పులుంటే వాటిని యుడైస్ ప్లేస్‌లో అప్డేట్ చేసుకోవాలని సూచించారు. తదనంతరం దీని ప్రకారమే మార్చ్ 2026లో జరగబోయే పదవ తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల నామినల్ రోల్ తయారు చేయబడునని పేర్కొన్నారు.

## ప్రెస్ క్లబ్ వార్షికోత్సవంలో దుప్పట్లు పంపిణీ





**దండేపల్లి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):** దండేపల్లి ప్రెస్ క్లబ్ వార్షికోత్సవం సందర్భంగా గురువారం కేక్ కట్ చేసి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.అలాగే మండలంలోని బిల్కుగూడలోని గిరిజనులకు ప్రెస్ క్లబ్ సభ్యులు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మండల సమస్యలు పరిష్కారానికి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా ఉంటూ పాత్రికేయులు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. సామాజిక సేవ చేయాలనే ఉద్దేశంతో తమ వంతుగా సహాయం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్లలో ఎటువంటి లోటుపాట్లకు తావు ఇవ్వకూడదు

– కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో జరుగుతున్న మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆమె, సౌకర్యాలు, హెల్ప్ డెస్క్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులు ఇచ్చిన వివరాలు తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రికార్డును పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద నిరంతర పటిష్ఠ పోలీసు బందోబస్తు కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడుతలో తొమ్మిది జెడ్పీటీసీ, 75 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. నామినేషన్లు నేటి నుంచి 11వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడతాయని, అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి, అభ్యర్థులకు అవసరమైన సమాచారం అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ తనిఖీలో తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రావు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రామ్ నగర్ అంగన్వాడి

– వన్,టూ,లో పోషక మాసం

– మెరుగైన పౌష్టికాహారం తీసుకోవాలి సిడిపిఓ శ్రీలత





**ఖానాపూర్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి) :** గర్భిణీలు బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఖానాపూర్ సిడిపిఓ శ్రీలత అన్నారు పట్టణంలోని శ్రీరామ్ నగర్ కు చెందిన అంగన్వాడి 1,2 కేంద్రాలలో గురువారం పోషక మాస సమావేశాలు నిర్వహించారు ఇందులో సూపర్వైజర్ శ్యామల అంగనవాడి ఉపాధ్యాయులు చంద్రకళ చందు రాణి లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలు ఇస్తున్న పోషక ఆహారాలనుతుచా తప్పకుండా తీసుకొని బాలింతలు గర్భిణీలు బలపడాలన్నారు మధ్యాహ్న భోజనాన్ని సెంటర్లోనే తినాలన్నారు అంగన్వాడి విద్యార్థులతో పాటు తల్లులను పిల్లలను జాగ్రత్తగా చూసుకొని మెను ప్రకారం ఆహారం అందించాలని శ్రీలత అన్నారు ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు.

## ఖానాపూర్ మండల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




**ఖానాపూర్ అక్టోబర్ 9(ప్రజాజ్యోతి) :** స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పరిషత్ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గురువారం సందర్శించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఎంపీడీవో రమాకాంత్ ఎమ్మార్వో సుజాత ఎస్సై రాహుల్ గైక్వాడ్ తో పాటు తదితర అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ సమర్థ వంతంగా నిర్వహించాలని అన్నారు.

# నిరసన వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు




**మల్దకల్ అక్టోబర్ 09(ప్రజా జ్యోతి డివిజన్):**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు గురువారం మల్దకల్ మరియు ఎర్రవల్లి మండల గణిత ఉపాధ్యాయులకు మూడు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనది. ప్రస్తుతం ఎలక్షన్ డ్యూటీలు మరియు ఎస్ఏ 1 పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో సిలబస్ను పూర్తి చేసుకునే బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నది ఇట్టి క్లిష్ట పరిస్థితుల్లో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించుట అంతా అత్యవసరమా అని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రశ్నించడమైనది. ఇప్పటికే సెలవులు దసరా పండగ సెలవులు మరియు స్థానిక పరిస్థితుల దృష్ట్యా విద్యార్థుల హాజరు తగ్గిపోయినది పాఠశాలలు గాడిలో పడే సమయంలో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుట ఎంతవరకు సబబు అని ప్రశ్నించడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం విరామ సమయంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేయడమైనది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, వెంకటేష్,భాస్కర్ గౌడ్, రవీందర్,కృష్ణయ్య, శ్రీనివాసులు,సతీష్చంద్ర, రమణా రెడ్డి,అనిత,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షిరాం 19వ, వర్ధంతి



**మల్దకల్ అక్టోబర్ 09(ప్రజా జ్యోతి డివిజన్):** కాన్షిరాం పోరాటన్ని,శ్రమని ఆదర్శంగా తీసుకొని పోరాటం చేస్తాం అని బిఎస్పీ గద్వాల నియోజకవర్గం అధ్యక్షులు బండారి ఎస్ రాజ్ తెలిపారు. గద్వాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నరేష్,మల్దకల్ మండలం అధ్యక్షులు ఉలిగడ్డల గోవింద్ ఆధ్వర్యంలో జరిగిన కాన్షిరామ్ 19వ,వర్ధంతి ప్రోగ్రాం కి ముఖ్య అతిథిగా బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు బండారి ఎస్ రాజ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ,నా ప్రజలు ఈ దేశంలో పాలితులుగా కాక పాలకులుగా ఉండాలి" అని అంబేద్కర్ కన్న కలల్ని సాఫల్యం చేశాడు మాన్యశ్రీ కాన్షీరామ్.స్వతంత్ర భారత దేశ చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి ఒక దళిత మహిళను ముఖ్యమంత్రిగా చేసి చెప్పులు కుట్టే చేతులకు రాజదండాన్ని అందించాడు.ఇదంతా రాత్రికి రాత్రే జరిగిపోలేదు.ఎన్నో రోజులు,ఎన్నో నెలలు,ఎన్నో సంవత్సరాలు,ఎన్నో దశాబ్దాలు సాగిన రాజకీయ వ్యవసాయం, త్యాగశీలమైన ఆచరణ, నిరంతర శ్రమ, సంఘర్షణ, ఎన్నో అవమానాలు, కాన్షీరామ్ రాజీలేని పట్టుదల,అంబేద్కర్ ఆశయాల పట్ల ఉన్న అచంచలమైన విశ్వాసం. బహుజన సమాజం పట్ల ఉన్న అమితమైన ప్రేమ,ఎన్ని అవరోధాలు, అడ్డంకులు ఎదురొచ్చినా ఎదురొడ్డి నిలబడగలిగిన శక్తిసామర్థ్యాలు,మొండితనం వీటన్నిటి వలన దళితులు రాజ్యాధికారాన్ని చవిచూడగలిగారు అని అన్నారు.


# జిల్లాకు చేరుకున్న ఎన్నికల పరిశీలకుడు శ్రీ వత్స కోట



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాకు సాధారణ పరిశీలకులు శ్రీవత్స కోట %ఐూూ% జిల్లాకు చేరుకున్నారు.వారిని గురువారం కలక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ బాదావత్ సంతోష్,అదనపు కలెక్టర్ దేవ సహాయం పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం ఇరువురితో జిల్లాలో స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థుల, ఎన్నికల విధానాన్ని తెలుసుకోని,స్థానిక సంస్థల ఎన్నికలపై తీసుకున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమం లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వెల్దండ తహసీల్దార్ కార్యాలయాన్ని తనఖీ చేసిన కలెక్టర్

– పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి – జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం వెల్దండ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ కార్తీక్ కుమార్‌ను ఆదేశించారు. కార్యాలయం సిబ్బంది హాజరు ఇతర వివరాలపై ఆరా తీశారు. వెల్దండ మండల పరిధిలో 16 రెవెన్యూ సదస్సులలో వచ్చిన 363 మహబూబాబాద్ దరఖాస్తులు స్వీకరణ జరిగిందని,వచ్చిన దరఖాస్తులకు నోటీసులు జారీ చేసామని ఇప్పటివరకు 110 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని 253 దరఖాస్తుల విచారణ కొనసాగుతుందని కలెక్టర్ కు తహసిల్దార్ కార్తీక్ కుమార్ వివరించారు. కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ కార్తీక్ కుమార్, డిప్యూటీ తాహసిల్దార్ కిరణ్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది నసీరుద్దీన్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

– జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం జడ్చర్ల మండలంలోని కోడుగల్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అన్నంలో కొద్దిగా వడ్ల గింజ మెరికలు ఉండడం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం ను మంచిగా కడిగి వండి, విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలన్నారు. కళాశాలలో పుడ్ కమిటీ బోజన నాణ్యతను పరిశీలించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించ కుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఎస్పీ పరదేశి నాయుడు చనిపోయిన స్థలంలో విగ్రహ ప్రతిష్ట చేయాలి

– ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు స్థానిక ప్రజల అభిప్రాయాలు




**కొల్లాపూర్ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి.** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ గా విధులు నిర్వహించిన ఎస్పీ పరదేశి నాయుడు. 1997 సంవత్సరంలో కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామంలో మావోయిస్టులు ఫారెస్ట్ ఆఫీసును బ్లాస్టింగ్ చేశారు. అట్టి విషయాన్ని ఎస్పీ పరదేశి నాయుడు బ్లాస్టింగ్ జరిగిన ఫారెస్ట్ ఆఫీసును పరిశీలించడానికి వెళుతుండగా.జిల్లా నుంచి బయలుదేరిన సమాచారాన్ని మావోస్టులు పసికట్టి ఈ దారిలోనే వస్తాడు అన్న విషయం ముందు తెలుసుకున్న మావోయిస్టులు ప్లేస్ ఫిక్స్ చేసుకోని, మందు పాత్రలతో ఎస్పీ పరదేశి నాయుడుని బ్లాస్టింగ్ చేయడం జరిగింది. 1997 సంవత్సరంలో నల్లమల్ల అడవిలో ప్రాంతాలలో మావోస్టులు విపరీతంగా నక్సలైట్లు ప్రభావం ఎక్కువ ఉండేది. ఆ సమయంలోనే నక్సలైట్లు కొల్లాపూర్ నియోజకవర్గ పట్టణ గ్రామాలలో వ్యక్తుల విధిగా మావోలు చలామణి చేసేవారు. ఎస్పీ పరదేశి నాయుడు చెడిపోయిన స్థలం పెద్ద ఎగుదాల చిన్న ఎగుదాల మధ్యలో (ఫారెస్ట్. ఈకోపార్క్ ) దగ్గర. ఎస్పీ పరదేశి నాయుడు చనిపోయాడు. కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామంలో మావోస్టులు ఫారెస్ట్ ఆఫీసును బ్లాస్టింగ్ చేసిన సంఘటన స్థలాన్ని పరిశీలించడానికి మహబూబ్నగర్ జిల్లా నుండి బయలుదేరిన ఎస్పీ పరదేశి నాయుడు. వస్తుండగా మావోస్టులు పసికట్టి సోమశిల కొల్లాపూర్ గట్ల మధ్యలో మందు పాత్రలు పెట్టి ఎస్పీ పరదేశి నాయుడుని వారితో పాటు సిబ్బంది బృందాన్ని మావోస్టులు హతమార్చారు మార్చారు. ఎస్పీ పరదేశి నాయుడు డ్యూటీ తన ప్రాణంగా భావించి ప్రజలకు అందుబాటులో ఉండి అంగరక్షకుడి సేవలు బాధ్యతలను ప్రజలకు అందించారు. స్థానిక ప్రజలు ఎస్పీ పరదేశి నాయుడు మరణించిన స్థలం దగ్గర ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పోలీసులు ప్రజలు కోరడమైనది.ఎస్పీ పరదేశి నాయుడు విగ్రహాన్ని పెట్టాలని అందరికి అభిప్రాయాలు ఉన్నాయి. ఆయన రాజ్యాంగ విలువల బద్దంగా కాకి బట్టలకు ఇచ్చే మర్యాద ఇచ్చారు. కద్దర్ బట్టలకు ఇచ్చే మర్యాద ఇచ్చారు. రెండింటి మధ్యన తేడా అనేది డ్యూటీలో చూపించారు. ఆ మహానుభావుడు చివరికి ప్రజల కొరకు ప్రాణాలను అంకితం చేసిన మహానుభావుడు ఎస్పీ పరదేశి నాయుడు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభలో 98 జీవో వినతి పత్రాలు. నిర్వాసితులు ఎదురుచూపులు

– నిర్వాసితులకు ఎదురవుతున్న కష్టాలు తొలగి ప్రభుత్వాలు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి

– ఉద్యోగాలు వస్తావని మొక్కుబడి తీర్చుకుంటున్న నిర్వాసితులు – మాసం బాబా దర్గా వద్ద 98 జీఓ శ్రీశైలం నిర్వాసితుల ప్రార్థనలు



**కొల్లాపూర్ అక్టోబర్ 9 ప్రజా జ్యోతి.** పెంట్లవెల్లి మండలం జట ప్రోల్ గ్రామంలోని మాసం బాబా దర్గా వద్ద 98 జీవో శ్రీశైలం నిర్వాసితులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇది స్థానిక గ్రామంలో ముఖ్యమంత్రి బహిరంగ సభలో నిర్వాసితులు ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. వాటి నుండి నేటి వరకు స్పందన లేదు. 1980 సంవత్సరంలో శ్రీశైలం డ్యాం నిర్మాణం నిర్మించడానికి 93 గ్రామాల ప్రజలు భూమిలో ఇల్లు సర్వస్వం కోల్పోయారు, అట్టి విషయాన్ని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకుపోయాము ముఖ్యమంత్రి సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యమంత్రి కి 98 జీవో ఉద్యోగాలపైన తెలియపరిచారు. నాటి నుండి నేటి వరకు జిల్లా కలెక్టర్ల ఆఫీసులో నిర్వాసితుల ఫైలు పైన పర్యవేక్షణ కూడా అధికారులు చేయలేదు. ఇప్పటికైనా మంత్రుల మనుషులు మార్చి అధికారులకు ఆలోచనలు తెప్పించే విధంగా బాబా సమాధి దగ్గర ప్రార్థనలు చేసుకుంటున్న 98 జీవో నిర్వాసితులు. గతంలో కూడా స్థానిక మంత్రి జూపల్లి క్యాంపు ఆఫీసు దగ్గర 98 జీవో ఉద్యోగాలపైన నిర్వాసితులము అందరము కలిసి మాట్లాడాం. మీ సమస్య ఏళ్ల తరబడిగా ఉన్నది కాబట్టి త్వరలోనే నీకు ఉద్యోగాలు నష్టపరియాలు వచ్చే విధంగా చూస్తానని మాట ఇచ్చారు మంత్రి జూపల్లి అందులో భాగంగా కొందరికి నిర్వాసితులకు 25 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని మాట ఇచ్చారు.

# బహుజన యుద్ధ వీరుడు మాన్యవర్ కాన్సిరాం.19.వ వర్ధంతి వేడుకలు

– బహుజన ఉద్యమంలో నాయకులు అమ్ముడు పోవద్దు.అలసిపోవద్దు.ఆగిపోవద్దు.

– చివరి రక్తపు బొట్టు వరకు కాన్సిరాం సిద్ధాంతాలు పాటించాలి – బిఎస్పి పార్టీ అంటే ఆత్మగౌరవంతో అధికారం, సమాన వాట నినాదం



**కొల్లాపూర్ అక్టోబర్ 9 ప్రజాజ్యోతి.** బహుజన్ సమాజ్ పార్టీ, కొల్లాపూర్ నియోజక వర్గం ఆధ్వర్యంలో బామ్ సేఫ్ , డి ఎస్ ఫోర్. బహుజన సమాజ్ పార్టీ పార్టీ,వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి సందర్భంగా అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అంజి అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం దగ్గర కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొల్లాపూర్ బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య మాట్లాడుతూ.ఎస్సీ, ఎస్టీ, బీసీ, లను కుట్రపూరితంగా అణచివేస్తున్న అదే పార్టీలను త్రిప్పుకొట్టుటకు బహుజనులు అంత ఏకం కావాలన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీలకు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, పార్టీలు అద్దె కొంపలని, ఆ పార్టీలలో బందిఖానాలో ఉండే కీలుబొమ్మ పదవులు తప్ప అధికారం రాదన్నారు, తరతరాలుగా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా బహుజనులను అణచివేస్తూ కుట్రపూరితంగా మోసం చేస్తున్నారని, ఈ కుట్రలను తిప్పికొట్టుటకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ, అగ్రకుల పేదలు,ప్రజాస్వామ్యవాదులు ఏకం కావాలన్నారు, మన్యవర్ కాన్షిరాం. దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజకీయ అధికార దండాన్ని రుచి చూపించి, మన ఓట్లు వేసుకోవడం ద్వారా అది సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు, గాడిదలకు గడ్డి వేసి ఆవులకు పాలు పితికితే పాలు రావని, అగ్రకుల మనువాద కాంగ్రెస్, బిజెపి , బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు వేసి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అధికారంలోకి రాలేరన్నారు, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం ఉద్యమంలో కార్యకర్తలు అమ్ముడుపోకుండా,అలసిపోకుండా, ఆగిపోకుండా, ఉద్యమించాలన్న కాన్సిరాం నినాదాన్నిగుర్తుచేశారు. బీఎస్పీ సీనియర్ నాయకులు సుధాకర్, నాగశేషు, మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ బహుజనులందరూ చేయి చేయి కలిపి ఐక్యమత్యంతో టైం, టాలెంట్, ట్రెజరీని ఉద్యమానికి అందించి, ప్రజల కష్టాలు తీర్చడానికి కంకణ బదులు కావాలన్నారు. ప్రతి గ్రామం లో ప్రతి మండలంలో పార్టీ ఏనుగు గుర్తి సింబల్ పై ఎంపీటీసీ, జెడ్పిటిసి, గా పోటీ చేసే అభ్యర్థులకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు, సమస్త సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారం మన ఓట్లు మనం వేసుకోవడం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు, ఆధిపత్యకుల అధికారంలో ఉన్నన్ని రోజులు బహుజన కులాల పైన మానసిక, భౌతిక దాడులు జరుగుతూనే ఉంటాయని, బహుజన కులాల్లోని విద్యావంతులు పూలే, అంబేద్కర్, సిద్ధాంతాలను కొనసాగించి పాటించగలిగితే మార్పు సాధ్యమై అధికారం వస్తుందన్నారు, కార్యక్రమంలో జిల్లా నాయకుడు దాసు అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మండల నాయకులు రామకృష్ణ, పారిజాత,దానయ్య,ఆనంద్, గోవుకుర్మయ్య మేఘరాజు, శరత్, నరేష్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది

– జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల – నేటినుండి 11వ, తేది వరకు నామినేషన్లు – మొదటి విడతలో 31 జిల్లాల్లో పోలింగ్




**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. మొదటి విడత జెడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలకు గురువారం రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ ను విడుదల చేశారు. నేటి నుంచి ఈనెల 11వ,తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో రెండు విడతలుగా ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 31 జిల్లాల్లో 58 రెవెన్యూ డివిజన్లు, 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లను ఎన్నికల అధికారులు స్వీకరించనున్నారు. నామినేషన్‌లు వేసే అభ్యర్థులు కొంత మేర డిపాజిట్ చేయాల్సి ఉంటుందని జెడ్పీటీసీ జనరల్ అభ్యర్థి 5000, రిజర్వేషన్ అభ్యర్థి 2,500 రూపాయలు డిపాజిట్ చేయాల్సి ఉండగా ఎంపీటీసీ నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థి 2,500 రిజర్వేషన్ అభ్యర్థి 1,250 డిపాజిట్ చేయాల్సి ఉంటుందని,ఈనెల 23న, పోలింగ్ జరుగనుండగా నవంబర్ 11న, కౌంటింగ్ జరుగనుందని అధికారులు తెలిపారు. తొలి విడతలో సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్,గజ్వేల్ డివిజన్ పరిధిలోని 15 జెడ్పీటీసీ,25 ఎంపీటీసీ స్థానాలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మండల పరిషత్ లో జెడ్పీటీసీ నామినేషన్లను స్వీకరించనుండగా ఎంపీటీసీ స్థానాలకు క్లస్టర్ స్థాయిలో నామినేషన్లు స్వీకరిస్తారు. సంగారెడ్డి జిల్లాలో తొలి విడతలో జహీరాబాద్,నారాయణఖేడ్ డివిజన్లలోని 12 జెడ్పీటీసీ,129 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనుండగా,మెదక్ జిల్లాలో మెదక్ డివిజన్ పరిధిలోని 10 జెడ్పీటీసీ,99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ జరుగనుందని ఎన్నికల అధికారులు రిలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన భాజపా నాయకులు



**మహమ్మదాబాద్ అక్టోబర్ 9( ప్రజాజ్యోతి):** కేంద్రంలో భాజపా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతోనే భాజపా నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. గురువారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాజపా నాయకులు మాజీ ఎంపిటిసి సభావత్ గోపాల్, కే గోపాల్ ,పాండు, రాహుల్, జేమ్లా నాయక్, వారి అనుచరులతో కలిసి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకోవడానికే కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి ప్రకటించిన అబద్ధపు హామీలను, మోసాలను, మాయమాటలను రాష్ట్ర ప్రజలు గుర్తించారని తెలిపారు. సమస్యలపై ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ నడిపిస్తుందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనను తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకట్రామిరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, బాలవర్ధన్ రెడ్డి, రాజేశ్వర్, అశోక్ రెడ్డి, సాయికుమార్, గీతా పాండు, గోపాల్ రెడ్డి, కోట్ల రాములు, చిన్న హనుమయ్య, ఆయా గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

**- డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి) :** కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా ఈ నెల 12 ఆదివారం రోజు అప్పుడే పుట్టిన పాప నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రుల బాధ్యత తీసుకొని పల్స్ పోలియో చుక్కలను తప్పని సరిగా వేయించి,పోలియో నిర్మూలనకు సహకరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారతదేశంలో గత 14 సంవత్సరంల నుండి పోలియో కేసు నమోదు కానప్పటికీ రాష్ట్రంలోని పట్టణ జనాభా అధికంగా ఉన్న హనుమకొండ జిల్లాతో పాటు మొత్తం ఐదు జిల్లాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని,12న జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల (84301) పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు (472) బూతులు(17)బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లాంటిట్రాన్సిట్ పాయింట్లు మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ ఏ మహేందర్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారని, జిల్లాకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేశారని ఆయన అన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. జూమ్ ద్వారా వైద్యాధికారులు, సూపర్వైజర్స్ తో డీఎంహెచో, డీఐఓ సమావేశం నిర్వహించారు.

## మెడికల్ సీటు సాధించిన ప్రగతి విద్యార్థిని శ్రావణికి సన్మానం




**పాలకుర్తి అక్టోబర్ 09 ప్రజాజ్యోతి :** ప్రగతి విద్యానిలయం లో పదవ తరగతి వరకు విద్యనభ్యసించి ఎంబిబిఎస్ లో సీటు సాధించిందన మండలంలోని తీగారం గ్రామానికి చెందిన పోగు శ్రావణిని,తండ్రి నాగరాజును గురువారం ప్రగతి విద్యాలయ ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు సన్మానించారు. మా విద్యాలయంలో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించిన శ్రావణి,మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలిచిందని తెలిపారు. మా పాఠశాల స్థాయిలో అందించిన బేసిక్స్ ఆమె ఎదుగుదలకు ఉపయోగ పడ్డాయని,ఆమెకుఎంబిబిఎస్ సీటు రావడం పట్ల గ్రామస్తు లు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం



**లింగాల గణపురం, అక్టోబర్, 9 (ప్రజా జ్యోతి) :** నామినేషన్ ప్రక్రియ సజావుగా జరగాలి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో మొదటి విడతగా ఆరు మండలాల్లో.6 జెడ్పిటిసి, 70 ఎంపీటీసీ స్థానాలకు ఎలక్షన్లు జరగనున్నాయి.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకి సంబందించి ఈరోజు జరగనున్న నోటిఫికేషన్ విడుదల,నామినేషన్ ప్రక్రియ కై చేసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు ఎంపీడీఓ కార్యాలయం కి వెళ్లి నామినేషన్ ప్రక్రియ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్ ప్రక్రియ లో భాగంగా నోటీస్ ప్రదర్శించిన విధానాన్ని అలాగే హెల్ప్ డెస్క్ లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు వారి విధుల పట్ల ఉన్న అవగాహన ను కలెక్టర్ పరిశీలించారు నామినేషన్ స్వీకరణ సమయం లో ఆర్వో, ఏ ఆర్వో ఏమేమి చెక్ చేయాలో క్షుణ్ణంగా కలెక్టర్ వివరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.మొదటి విడత లో జిల్లాలో పలు మండలాలతో పాటు లింగాల గణపురం మండలాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఈ రోజు నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారుప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే అక్కడ సంప్రదించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ జరిగే ఈ మూడు రోజులు ఉదయం 10.30 గంటల నుండి నుండి సాయంత్రం 5 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ మాధురి షా, డిప్యుటీ సీఈవో సరిత, లింగాల ఘనపూర్ తహసీల్దార్, ఎంపీడీఓ రఘు రామకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు చోరి బీజేపిదే

**- కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 09(ప్రజాజ్యోతి) :** ఓటు చోరి చేసి జాతీయ స్థాయిలో బీజేపి అధికారంలోకీ వచ్చిందని వరంగల్ కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ చైర్మెన్ శామంతుల శ్రీనివాస్ అన్నారు. బీజేపి అన్ని రాష్ట్రాలలో ఎన్నికలలో ఓటు చోరి చేసి, ఈవీఎం లను టాంపరింగ్ చేసి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని బీజేపి ప్రభుత్వన్ని అధికారంలోంచి దించాలని ప్రజలకు పిలుపినిచ్చారు. గురువారం శివనగర్ 34 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టీమల్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఓటు చోరి కార్యక్రమంనకు అనూహ్య స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రావుల విజయరాంచందర్, రంగరాజు వినయ్, పట్టూరి సుధాకర్, బేతి రంజిత్, శెట్టి రాజేష్, కొర్రపాటి రాధిక, వెంకన్న, రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి లేకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఎమ్మెల్యే నాగరాజ్

**హన్మకొండ 09 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని విధంగా మంజూరు చేసినవి దాదాపు 90 శాతం ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం డబ్బులు ఇచ్చినట్టు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని జైలుకు పంపిస్తా.అందరం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాం. పాత, కొత్త అనే విషయాన్నీ మర్చిపోయి పార్టీని అభివృద్ధి దిశగా ముందుకు, తీసుకెళ్లాలన్నారు. జడ్పిటిసి, ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా మనందరం సమిష్టిగా కలిసి పని చేద్దామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేడు హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని 5 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మాట్లాడుతూ..వర్ధన్నపేట నియోజకవర్గంలో 90 శాతం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, ఎక్కడా అవినీతి లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, గ్రామ,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పదవులు, పథకాలు అమ్ముకున్నారని, కానీ ఇప్పుడు అలా కాదని అన్నారు. ఎదుటి వారు తప్పుచేశారని మనం చేయవద్దని, మనం నిజాయితీగా పని చేద్దామని, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో






ఉంటూ వారికీమనకు తోచిన సహాయం చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాలలో అందరినీ సమన్వయం చేసుకొని సమిష్టి నిర్ణయంతో లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. వచ్చే మూడు ఏళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని హామీ ఇచ్చారు. ఎక్కడా, ఎవరికీ నయా పైసా ఇవ్వొద్దని సూచించారు.గత 10 సం. బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ధి జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని అలియాస్ కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్ళీ తెర మీదికి వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరు మా నాయకుడు రేవంత్ రెడ్డి విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా మీకు సిగ్గు రావడంలేదన్నారు. ప్రజలందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెగడపల్లి ఫ్యాక్స్ చైర్మన్ చల్ల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్ కుమార్ తో పాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం అవినితి పరుల గుండెల్లో మరఫిరంగు




**డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**

**ఆత్మకూర్, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** సమాచార హక్కుచట్టం అవినితి పరుల గుండేల్లో మరఫిరంగని స.హ చట్టం అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోని, అక్రమ అవినితిని నిర్మూలించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్ )రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రములో డిబిఎఫ్ ఆద్వర్యంలో సమాచార హక్కు చట్టం 20 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా పరిరక్షణ వారోత్సవాల ప్రచారోద్యమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం, 2005, ఆర్టీఐ అనేది ప్రభుత్వ రంగ సంస్థల నుండి సమాచారం పొందడానికి పౌరులకు అధికారాన్నిచ్చే చట్టమే ఈ ఆర్టీఐ చట్టం అన్నారు. చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తవుతున్నందున ఈ నెల 5 నుండి 12 వరకు జరుగుతున్న వారోత్సవాలలో బాగంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేదావులు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబు దారీతనాన్ని ప్రోత్సహిస్తూ అవినీతిని అరికట్టడానికి సమాచార హక్కు చట్టం సహాయ పడుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం, భారతీయ పౌరులు ప్రభుత్వ సంస్థల వద్ద ఉన్న సమాచారాన్ని, రికార్డులను కోరవచ్చు. ఈ చట్టం వినియోగదారులకు సాధికారతను కల్పించి, ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేస్తుందన్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) ప్రకారం, ప్రతి భారత పౌరుడు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే హక్కును కలిగి ఉంటాడన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వాల పనితీరులో బహిరంగత, జవాబుదారీతనం పెరుగుతూ సమాచారం సులభంగా అందుబాటులో ఉండటం వల్ల అవినీతిని అరికట్టడానికి ఈ చట్టం ఒక ముఖ్య సాధనమన్నారు. పౌరులు లిఖితపూర్వకంగా సమాచారాన్ని కోరుతూ అభ్యర్థన చేయాలన్నారు. సాధారణంగా సమాచారాన్ని 30 రోజులలోపు అందించాలి, కొన్ని అత్యవసర సందర్భాలలో 48 గంటలలోపు అందించాలన్నారు. కేంద్రంలో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి), రాష్ట్రాలలో రాష్ట్ర సమాచార కమిషన్లు ఈ చట్టాన్ని అమలు చేస్తాయన్నారు. సమాచార హక్కు చట్టాన్ని నీరుగార్చటానికి మరొక చట్టాన్ని తీసుకొచ్చి ప్రజల దగ్గర కు వస్తున్న సమాచారాన్ని దూరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతుందన్నారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా పౌర సమాజం స్పందించి తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, నాయకులు సదానందం, స్వామీ, అయిలయ్య, బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం.. పట్టించుకోని అధికారులు..

- గ్రామాల్లో రోజు రోజుకి పెరిగి పోతున్న వీది కుక్కల బెడదా..
- చింతనెక్కొండలో కుక్కకాటుకు గురైన వృద్ధుడు..
- ద్విచక్ర వాహనదారులను సైతం వదలని వీధి కుక్కలు







**పర్వతగిరి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామానికి చెందిన దబ్బెట కొమ్మాలు తండ్రి వీరయ్య ఇంటి నుండి వ్యవసాయ భూమి పొలానికి నీళ్ళు పెట్టేందుకు వెళ్తుండగా మార్గమధ్యంలో వీది కుక్కలు గుంపుగా చుట్టూ ముట్టాయి. అందులో ఒక కుక్క కాలును బలంగా నోటితో అందుకొని పీకింది. చుట్టు పక్కల ఉన్న గ్రామస్తులు కర్రల సాయంతో కుక్కలన్నీటిని చెల్లా చదరం చేసి వాటిని దూరంగా వెళ్లగొట్టి కాలుకు రెండు వైపులా రక్తస్రావం అవుతున్న కొమ్మాలను పక్కన కూర్చోబెట్టి తాత్కాలికంగా కాలుకి కట్టు కట్టి మెరుగైన వైద్యం కోసం పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 200కు పైగా కుక్కలు ఉన్నాయి. రోజు వీధి వీధినా గల్లి గల్లిన కుక్కలు గుంపులుగా తిరుగుతూ గ్రామస్తులను, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను, రైతులను, కూలీలను భయభ్రాంతులకు గురి చేస్తూ కరుస్తున్నాయని ఆరోపించారు. నెక్కొండ వరంగల్ ప్రధాన రహదారి కావడంతో నిత్యం రద్దీగా వాహనాలు వెళుతూ ఉంటాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్తున్నా వారిని వీరి కుక్కలు వెంబడించడంతో కింద పడి కాళ్ళు చేతులు విరిగిన రోజులు ఉన్నాయని ఇదే విషయమై పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో వీధి కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని వేడుకున్నారు.

**నెల వ్యవధిలోనే పదిమంది గ్రామస్తులు కుక్క కాటుకు గురి..** మండలంలోని వడ్లకొండ గ్రామంలో కుక్కల బెడద మితిమీరి పోతుంది. గడచిన రెండు నెలలుగా వీధుల్లో వేటాడుతున్న కుక్కలు ఇప్పటి వరకు కనీసం పదిమందిని కరిచి గాయపర్చాయి. కుక్క కాటుకు గురైన వారిలో గ్రామానికి చెందిన బైరి బేబీ లత, జుట్టుకొండ సిరి, వెలిశాల వీరస్వామి, మూడెం అక్షిత్, పంతంగి నరసమ్మ, ఒక రైతుకు చెందిన బర్రెను సైతం కరిచింది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరూ సురక్షితంగా లేరు. రాత్రివేళలైతే వీధిలోకి వెళ్లడానికే గ్రామస్తులు భయపడుతున్నారు. కుక్కల దాడుల కారణంగా పలువురు స్థానికులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా స్కూల్కి వెళ్తున్న పిల్లలకు తీవ్ర భయం ఏర్పడింది. గ్రామంలో ఎలాంటి జంతు నియంత్రణ చర్యలు లేకపోవడంతో సమస్య మరింత పెరుగుతోంది. అధికారులు తక్షణమే స్పందించి కుక్కలను పట్టివేసి గ్రామాన్ని కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## స్థానిక ఎన్నికల్లో సిపిఐ (ఎం) బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**

**పాలకుర్తి అక్టోబర్ 09/ప్రజాజ్యోతి :** రాబోయే స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకా రెడ్డి తెలిపారు.గురువారం నియో జకవర్గ కేంద్రంలో చాకలి ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు ఏదునూరి మదార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన జడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులను ప్రజల, పక్షాన నిరంతరం కార్మికులు, రైతాంగం, వ్యవసాయ కూలీల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరిస్తున్న వారిని గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారు కార్మికుల ఆశయాల కోసం పోటీ చేస్తున్నారని ఇతర పార్టీల వారు అక్రమ సంపాదన కూడబెట్టుకునేందుకు ముందుకు వస్తున్నారని వారిని ఓడించాలని తెలిపారు. మండలంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరేయడమే లక్ష్యంగా కార్యకర్తలందరూ ముందుండి పని చేయాలన్నారు రానున్న



రోజులలో కమ్యూనిస్టులకు భవిష్యత్తు ఉంటుందని, చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని తెలిపారు. బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించి లౌకిక ప్రజాతంత్ర శక్తుల గెలుపుకు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, మూస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్,బచ్చు శ్రీలత, ఔడగాని మల్లేష్, కాకర్ల రమేష్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పిల్లలను అభినందించిన సీపీ



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09,(ప్రజాజ్యోతి) :** యం.బి.బి.ఎస్లో సీటు సాధించిన పోలీస్ పిల్లలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా సత్కరించి అభినందించారు. కొద్ది రోజుల క్రితం యం. బి. బి. ఎస్ మొదట విడత కౌన్సిలింగ్ లో సెంట్రల్ జోన్ షేక్ సలీమా కుమార్తె తాన్య సభ హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సాధించగా, హోంగార్డ్ బాలకిషన్ కుమారుడు ముప్పా చందుకు మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు, మరో హోం గార్డ్ మోహన్ కుమార్తె భవాని ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలో సీటు సాధించింది. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని, వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సాహించాలని, తమ పిల్లలు యం. బి. బి. ఎస్ సీటు సాధించడం కృషి చేసిన తల్లి దండ్రులకు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అడిషనల్ డీసీపీ లు శ్రీనివాస్, ప్రభాకర్ రావు, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ తో హోం గార్డ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గంధంగా దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్

**- ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు స్పందించాలి**
**-ఇంగిలి వీరేష్ రావు**



**పరకాల, అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి) :** ఆహ్లాదకరంగా ఉండాల్సిన దామెర చెరువు( మినీ ట్యాంక్ బండ్) ప్రాంతం దుర్గంధంతో, చెత్త చెదరంతో కంపు కొడుతూ పరిసర ప్రాంతా ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని బిఆర్ఎస్ యువజన నాయకుడు ఇంగిలి వీరేష్ రావు అన్నారు. పరకాల ప్రజలు వాకింగ్ చేయడానికి ఆహ్లాదకరంగా పిల్లలతో గడపడానికి గత ప్రభుత్వం సుమారు 4 కోట్ల రూపాయలతో దామెర చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పాలన పై శ్రద్ధ లేకుండా కేవలం పైసల పైనే శ్రద్ధ వహిస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. మునిసిపాలిటీ కి సంబంధించిన ఆటోలే ఇక్కడ చెత్త వేస్తున్నట్టు స్థానికులు వివరించారని, పక్కనే ఉన్న శ్రీనివాసకాలని ప్రజలు ఈ కంపును భరించలేక పోతున్నారని,ఈ దుర్గంధం వల్ల వారి ఆరోగ్యాలకు నష్టం జరుగుతుందని ఆయన అన్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమీషనర్ లు ఈ సమస్యపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక రైతు ఆత్మహత్య



**పర్వతగిరి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరారు ఇలా గ్రామానికి చెందిన మద్దెల శ్రీనివాస్(42) ఎకరం పొలంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఏటా దిగుబడి తగ్గి ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోవడంతో మనస్తాపానికి గురై రాత్రి సమయంలో ఇంట్లో నే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. శ్రీనివాస్ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

**రైతు ఆత్మహత్య.. కుటుంబ సభ్యులకు పలువురి పరామర్శ :** కల్లెడ గ్రామానికి చెందిన మద్దెల శ్రీనివాస్ అనే రైతు అప్పుల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందగా, ఎంజీఎం మార్చురికి తరలించారు. విషయం తెలుసుకున్న పలువురు భౌతిక దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, సొసైటీ చెర్మన్ యం.మనోజ్ గౌడ్, మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ తాళ్లపల్లి సంపత్ ,దొమ్మటి రాజు తదితరులు ఉన్నారు.

## ఆశీర్వదించండి.. గ్రామ సేవ చేస్తా

### గ్రామ ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలి
### దేశ బోయిన హరీష్ యాదవ్
### స్థానిక పోరులో పోటీకి యువకుడి సై
### పార్టీ విధేయుడికే ఎంపిటిసి సీటు
### తిలకం దిద్ది ప్రకటించిన గ్రామస్తులు

తుంగతుర్తి, అక్టోబర్ 9,(ప్రజా జ్యోతి): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీగా తనను ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని మండల పరిధిలోని వెంపటి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేశ





బోయిన హరీష్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ ఎంపీటీసీ స్థానానికి స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిపేందుకు ఆ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు యువకుడైన దేశ బోయిన హరీష్ యాదవ్ ను గ్రామ నాయకులు కార్యకర్తలు అందరూ ముక్తకంఠంతో ఎంపిటిసి అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడు తూ... యువకుడినైనా నన్ను తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు డాక్టర్ కిషోర్ కుమార్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నాపై బాధ్యతలు ఉంచితే నిస్వార్థంగా పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేశానని తెలిపారు. గత పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లో గ్రామంలో ఏ ఒక్క అభివృద్ధి పనులు కూడా మొదలు పెట్టలేదని ఎద్దేవ చేశారు. మీ బిడ్డగా యువకుడిగా మీ ముందుకు వస్తున్న ఆలోచించి యువతకు పట్టం కట్టాలని అన్నారు.

## సమతుల్య ఆహారంతోనే రక్తహీనత నివారించవచ్చు


### ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి వెల్లడి

నాంపల్లి, అక్టోబర్,09(ప్రజా జ్యోతి): సమతుల్యత ఆహారంతోనే రక్తహీనత నివారించవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి తెలిపారు. పోషణ్ అభియాన్ మాసోత్సవాల్లో



భాగంగా చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ముఖ్య అధిదిగా హాజరై మాట్లాడారు. బాలికలు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలని, చిరుధాన్యాలను మన పరిసరాల్లో దొరికే పండ్లను తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించవచ్చని, అంతేకాక కొన్ని ఆరోగ్య సూత్రాలు పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ హైస్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ మునగాల శ్రీనివాసరావు, సూపర్వైజర్ వసంత మరియు అంగన్వాడి టీచర్స్ సరస్వతి, సునీత, నిర్మల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



మునగాల అక్టోబర్ 9 ప్రజా జ్యోతి మునగాల మండలం బరాకతి గూడెం గ్రామ శివారులోని ఎన్ఎస్పి లిఫ్ట్ కెనాల్ లో గుర్తు తెలియని మగ మనిషి శవం గుర్తించడం జరిగిందని అట్టి వ్యక్తి యొక్క వయస్సు 40 నుండి 45 సంవత్సరాలు ఉండి బట్టతల కలిగి ఉన్న వ్యక్తి అని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ వ్యక్తి యొక్క రాజుకి ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ( 8712686048), రైటర్ రామారావు ( 9666692085) లకు తెలియజేయాలని,మృతదేహం కోదాడ గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీలో భద్రపరచడం జరిగిందని ఆయన అన్నారు.

## సాగర్ కాల్వలో పడి అయ్యప్ప మాలదారుడు మృతి

నడిగూడెం, అక్టోబర్ 9, ప్రజాజ్యోతి: మునగాల మండలం కృష్ణానగర్ గ్రామానికి చెందిన భూక్య బాబు





వయసు 20 కులం ఎస్టి బుధవారం ఉదయం అయ్యప్ప మాల ధరించి సాయంత్రం కృష్ణానగర్ వద్ద సాగర్ కాల్వలో స్నానం కొరకు దిగి ప్రమాదవశాత్తు కాలువలో గల్లంతై మృతి చెందాడు. గురువారం పాలేరు రిజర్వాయర్ లో హెచ్ది ఆర్ ఎఫ్ బృందంతో గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం లభ్యం కాగా పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ఏరియా హాస్పిటల్‌కి తరలించి,అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుమారుడు భూక్య భరత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి అజయ్ కుమార్ తెలిపారు.

## ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగండి

### కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పేందుకు ప్రజలు రెడీ : మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి, అక్టోబర్ 9(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి



రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ తెలిపారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కార్యకర్తలకు బాకీ కార్డులను పంపిణీ చేసి స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేసి మాట్లాడారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ఇప్పటివరకు ఒక్కో వ్యక్తికి ఎంత బాకీ పడ్డదో తెలియచేస్తూ కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం మీ వద్దకు వచ్చినప్పుడు వాళ్ళు ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించాలనీ అన్నారు. అన్నివర్గాల వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, పింఛన్ల పెంపు, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు భృతి, ఆటో కార్మికులు, రైతు కూలీలను మోసం చేసిన దుర్మార్గులు కాంగ్రెస్ నాయకులు అని దుయ్యబట్టారు. బాకీ కార్డులు చూపించి ఎండగట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో



బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,జిల్లా నాయకులు కేతిరెడ్డి గోపాల్ రెడ్డి,గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, గుండగాని దుర్గయ్య, మహిళా కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, గోపగాని శ్రీను, రమేష్,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత కొత్త ఆలోచన వైపు దృష్టి పెట్టాలి

### డాక్టర్ రాజ్ కుమార్

భువనగిరి,అక్టోబర్ 9(ప్రజాజ్యోతి) యువత కొత్త ఆలోచనలు చేయండి, భావి తరాలకు మార్గాన్ని వేయండి, యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్,వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్జీవో ఆర్గనైజేషన్,11వ సమావేశం భువనగిరి పట్టణం లోని పహాడి నగర్ లో ఉన్న శ్రీ నవ భారత్ డిగ్రీ అండ్ పీజీ కళా శాలలో జరిగింది.

దీనిలో భాగంగా,సంస్థ వ్యవ స్థాపకులు,డాక్టర్,చావా రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమారో,అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థయువత,కొత్త ఆలోచనలు చేసి భావి తరాలకు మార్గాలు వేయాలని దానికి అను గుణంగా,మీ ఆలోచనలు సాకారం చేసే ఇది ఒక చర్చవేదిక,అని అన్నారు యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్,కొత్త కొత్తగా ఆలోచిం చండి కొత్త ఆవిష్క రణ సృష్టించండి. మీ ఆశయానికి మేము దిక్సూచి అవుతా మని,అన్నారు. అదే విధంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ యువత నవ కల్పన లు,






సృష్టించండి,నవ భారతాన్ని నిర్మించండని విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు. అలాగే మీరు ఆలోచించండి మీ అభివృద్ధి దేశ అభివృద్ధి గా చాటండని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ అంభోజు మల్లేశం జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి ట్రెజరీ,వెంకట్ రాజు గౌడ్ జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ ,గాజుల వెంకటేష్ గౌడ్ శ్రవణ్ రెడ్డిసంపత్ కుమార్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి జెడ్పీటీసీ సీటును ఆశిస్తున్న ఆంగోతు సోమ్లా నాయక్

### జెడ్పీటీసీ బరిలో మరెందరో ఆశావాహులు
### ఎస్టీ కావడంతో పోటీ ఎక్కువగా ఉండే అవకాశం

తుంగతుర్తి, అక్టోబర్ 9(ప్రజాజ్యోతి): తుంగతుర్తి జెడ్పిటిసి ఎస్టి జనరల్ కావడంతో బరిలోకి దిగేందుకు మండల పరిధిలోని సింగారం తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ఆంగోతు సోమ్లా నాయక్ ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం



జెడ్పిటిసి ఎంపిటిసి నామినేషన్ల పర్వం మొదలు కావడంతో ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన సోమ్లా నాయక్ నామినేషన్ పత్రాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తరపున జడ్పిటిసి టికెట్ ఇచ్చి ఆశీర్వదిస్తే గెలిచి మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. గతంలో ఈ ప్రాంతం నుండి ఎంపీటీసీగా గెలిచి ఈ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో 1990 నుండి ఎన్ ఎస్ యు ఐ నాయకునీగా జిల్లా స్థాయిలో పనిచేసిన అనుభవం ఉంది అన్నారు.2007,2014 ఎన్నికల్లో జెడ్పిటిసి గా అవకాశం వచ్చిన అధిష్టానం వేరే వారిని చూపించడంతో అట్టి అవకాశాన్ని వదులుకున్నానని తెలిపారు. సంత సేవాలాల్ జయంతిని ఈ ప్రాంతంలో కనీవిని ఎరగని రీతిలో నిర్వహించి లంబాడాల ఐక్యతను చాటానని తెలిపారు. జెడ్పిటిసి అభ్యర్థిగా ముగ్గురు పేర్లు కాంగ్రెస్ అధిష్టానానికి పంపించగా అందులో తన పేరు కూడా ఉండడం గర్వంగా ఉందని ఈ ప్రజలు ఆశీర్వదిస్తే మరింత సేవ చేసే అవకాశం కోరుతున్నానని పేర్కొన్నారు.

## నల్గొండ జిల్లా సాధారణ పరిశీలకురాలుగా ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి

నల్గొండ అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి ప్రతినిధి): ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నల్గొండ జిల్లా



సాధారణ పరిశీలకురాలుగా రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి, కొర్ర లక్ష్మిని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈ మేరకు గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి తో సమావేశమై మొదటి విడత ఎన్నికలు జరగనున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాల నామినేషన్ల నోటిఫికేషన్, నామినేషన్ల ఏర్పాట్లపై చర్చించారు. ఎంపిటిసి, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా అమలు చేసేందుకు తీసుకున్న చర్యలు, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె నల్గొండ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ కేంద్రాలలో ఏర్పాట్లను తనిఖీ చేశారు. హెల్ప్ డెస్కులు, రిటర్నింగ్ అధికారి చాంబర్, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటుచేసిన టేబుళ్లు, ఇతర సౌకర్యాలను ఆమె పరిశీలించారు. అనంతరం కనగల్ ఎంపిడిఓ కార్యాలయంలో మొదటి విడత ఎంపిటిసి, జడ్పిటిసి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల సందర్భంగా మొదట విడత ఎన్నికలు నిర్వహించనున్న ఎంపిటిసి, జడ్పిటిసి వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మికి తెలియజేస్తూ నల్గొండ జిల్లాలో మొదటి విడతున నల్గొండ, దేవరకొండ డివిజన్లలోని 18 మండలాలు, 196 ఎంపీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, నోటిఫికేషన్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నామినేషన్ల సందర్భంగా పాటించవలసిన నియమ, నిబంధనలను ఇదివరకే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయడం జరిగిందని, ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధిలో పాటించాల్సిన నియమ నిబంధనలు, నామినేషన్ వేసే



సమయంలో అనుమతించే వారి సంఖ్య, తదితర అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలిపామని, గురువారం నుండి నామినేషన్లు ప్రారంభమైనందున ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు వాటి విధులను ప్రారంభించాయని, ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైనంత సిబ్బందిని ముందే గుర్తించి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జిల్లా ఎస్పీ ద్వారా భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసి,గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి,స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి రాజ్ కుమార్, జడ్పి సీఈవో శ్రీనివాసరావు, డిపిఓ వెంకయ్య, పరిశీలకుల నోడల్ ఆఫీసర్ పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర 5వ, మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

మిర్యాలగూడ, అక్టోబర్ 09,( ప్రజాజ్యోతి ): ఈ నెల 14,15 తేదీలలో జరిగే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్



ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 5వ, మహాసభలను జయప్రదం చేయాలని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి కోరారు. గురువారం స్థానిక సి ఐటీయూ కార్యాలయంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలు రంగారెడ్డి జిల్లా తుర్కయాంజిల్ లో జరుగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకన్న,మోహన్,వీరయ్య,లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ బావాండ్ల పాండు,పాపిరెడ్డి,భాష, శాబునగర్ సిపిఎం పార్టీ కార్యదర్శి బంటు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండిస్తూ నిరసన

భువనగిరి, అక్టోబర్ 9(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్,బి ఆర్ గావాయీ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ,మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్ ప్రజా సంఘాల, నాయకుడు భట్టు రామచంద్రయ్య, మాట్లాడుతూ సుప్రీం కోర్టు,న్యాయమూర్తి పై జరిగిన దాడి హేయమైన చర్యాని ఈ ఘటన భారతదేశ రాజ్యాంగంపై జరిగిన దాడి అని దీనిని ప్రజా స్వామ్య వాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు. భారత ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజు,అని దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న న్యాయ వ్యవస్థకు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న జస్టిస్ గవాయిపై దాడికి ప్రయత్నించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే ఇది భారత రాజ్యాం గానికి ఒక మచ్చలాగా ఉండిపో తుందని వారు ఈ సందర్భంగా అన్నారు. భారతదేశంలో భారత రాజ్యాంగం,ప్రకారం అన్ని



మతాలకు కులాలకు సమాన హక్కులు ఉన్నాయి కానీ కొందరు మత ఉన్మాదులుగా వ్యవహరించి భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మానవత్వాన్ని కాలరాస్తు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని వారన్నారు. ఇలాంటి దుర్మార్గాపు చర్యల పట్ల ప్రభుత్వాలు కఠినంగా ఉండి రాజ్యాంగ వ్యతిరేక దాడులకు పాల్పడిన వ్యక్తులకు కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ సలహాదారుడు ఇబ్రహీం బియబాని,గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాషా,కోశాధికారి బైరపాక సీరిల్,సహాయ కార్యదర్శి ఎస్ కే హుస్సేన్ సభ్యులు ఫసిఉద్దీన్,కాంగ్రెస్ పార్టీమైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రఫీ ఉద్దీన్ గౌరీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంజద్,సిపిఎం పార్టీ నాయకులు మాయ కృష్ణ,మైనార్టీ నాయకులు అమీన్ మైమన్,హనీఫ్ మైమన్,సయ్యద్ మహది హాసన్,హాజీ,షకీల్,కబీర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో భారీ చేరిక



**గాంధారి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని గండివేట్, గండివేట్ తాండ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురువారం భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చిటికె రమేష్, నేనావత్ నర్సింగ్, వార్డు సభ్యుడు డా.శివ తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.గాంధారి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి జాజాల సురేందర్ నూతనంగా చేరిన నేతలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విసుగుచెందుతున్నారని, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ వైపు నాయకులు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన యువకులు



**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 9 ప్రజాజ్యోతి** ఇస్రోజీవాడి నుంచి కామారెడ్డి వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు పడకుండా గ్రామానికి చెందిన యువకులు అజిత్ సాయిలు గురువారం రోడ్డుపై గుంతలను మట్టితో పోల్చారు వర్షానికి రోడ్డు మొత్తం కొట్టుకుపోయిందని అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని గ్రామ ప్రజలు కోరారు.

## పేట్ సంగంలో జోనల్ వాలీబాల్ ఎంపికలు నిర్వహణ

– జిల్లా స్థాయి పోటీలకు అర్హత కోసం విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన



**గాంధారి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేట్ సంగంలో గురువారం రోజు జోనల్ స్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలు నిర్వహించరు. ఎస్‌జీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో గాంధారి, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాలకు చెందిన అండర్%-%14 మరియు అండర్%-%17 బాల, బాలికలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనడానికి ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేశామని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దయాకర్ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## విద్యుత్ పునరుద్ధరణ పనులు పరిశీలించిన ఎస్ఈ రవీందర్



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 9 (ప్రజా జ్యోతి)** విద్యుత్ పునరుద్ధరణ పనులు పరిశీలించిన నిజామాబాద్ ఎస్ ఈ రవీందర్. సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో, గురువారం విద్యుత్ పునరుద్ధరణ పనులు పరిశీలించిన, నిజామాబాద్ విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్. గత నెల క్రితం వరదల కారణంగా చిన్న వాల్గోట్, కొండూరు గ్రామాలలో విద్యుత్ శాఖకు జరిగిన నష్టాన్ని పరిశీలించి విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు, సిబ్బందికి తగిన జాగ్రత్తలు తీసుకుని పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఈ రవీందర్ వెంట డిఈ కామేశ్వరరావు, ఏడి శ్రీనివాస్, ఏఈ చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రామ పాలన అధికారులు గ్రామాల్లో కనిపించరా?

- తహసిల్దార్ కార్యాలయానికే పరిమితమవుతున్నారన్న ప్రజల ఆవేదన





**రాజంపేట అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలో గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషించాల్సిన గ్రామ పాలన అధికారులు ప్రజల మధ్యకు వెళ్లడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల పరిధిలోని వివిధ క్లస్టర్లకు నియమితులైన తొమ్మిది మంది గ్రామ పాలన అధికారులు బాధ్యతలు స్వీకరించి నెలరోజులు దాటినా, తమ తమ గ్రామాల వైపు వెళ్లకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుల్లో విస్తృతంగా ఇసుక విస్తారంగా పేరుకుపోయాయి. ఈ పరిస్థితిని ఉపయోగించుకుని గ్రామాల్లో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ, గ్రామ పాలన అధికారులు తహసిల్దార్ కార్యాలయానికే పరిమితమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. "గ్రామాల్లో ఇంత అవకతవకలు జరుగుతున్నప్పుడు అధికారులు అక్కడ ఎందుకు లేరు? కార్యాలయంలో వీళ్లకు ఏమి పని?" అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామ పాలన అధికారులు గ్రామాల్లో ఉండి భూమిశిస్తు, పన్నుల వసూలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, పథకాల లబ్ధిదారుల గుర్తింపు, విపత్తు నిర్వహణ వంటి బాధ్యతలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు. కానీ ప్రస్తుతం ఈ సేవల కోసం ప్రజలే స్వయంగా తహసిల్దార్ కార్యాలయానికి రావాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. "గ్రామ పాలన అధికారులు ఎప్పుడైనా మా గ్రామానికి వచ్చారా?" అని అడిగితే "వారెవరో కూడా మాకు తెలియదు" అని గ్రామస్తులు చెబుతున్నారు. ఇలాంటి నిర్లక్ష్య వైఖరిపై మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తక్షణమే గ్రామ పాలన అధికారుల వ్యవస్థపై సమీక్ష జరిపి, విధులు నిర్వర్తించని అధికారులు నియామకాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# రైతుల ఉచిత విద్యుత్‌తో నీటి వ్యాపారం

– అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం





**రాజంపేట అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో రైతుల కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న విద్యుత్‌ను కొందరు వ్యక్తులు అక్రమంగా నీటి వ్యాపారానికి వినియోగిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైతులు మాత్రం రోజుకు 12 నుండి 17 గంటలపాటు మాత్రమే విద్యుత్ పొందుతుండగా, కొంతమంది నీటిని ట్యాంకర్ల ద్వారా అమ్మకానికి వినియోగిస్తూ ప్రభుత్వ ఉచిత విద్యుత్ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు సమాచారం. స్థానికులు చెబుతూ %-% "రైతుల బోర్లకు ఇచ్చే ఉచిత విద్యుత్‌ను ప్రైవేట్ వ్యాపార ప్రయోజనాలకు వాడుతున్నారు. వ్యవసాయ బావి దగ్గర ఉన్న బోర్ల నీటిని రెండు ట్రాక్టర్లతో రోజంతా సప్లై చేస్తున్నారు. ఒక ట్రాక్టర్ నింపడానికి 20%-%30 నిమిషాలు పడుతుంటే, మిగతా సమయం పొలానికి వెళ్లే నీరు వృథా అవుతోంది. మార్చ్, ఏప్రిల్, మే నెలల్లో పశువులకు కూడా నీరు దొరకని పరిస్థితిలో కంపెనీకి మాత్రం నిరంతరంగా విద్యుత్, నీరు అందుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 10 హెచ్‌పి మోటార్‌ను రోజంతా నడపడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్‌పై ఓవర్‌లోడ్ ఏర్పడి తరచూ ఫ్యూజ్‌లు పోతున్నాయని, విద్యుత్ అంతరాయాలను ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. "ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తుంది. అయితే అదే విద్యుత్‌ను నీటి వ్యాపారానికి వాడటం ఎలాంటి న్యాయం? విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడున్నారు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సమాచారం ప్రకారం, ఆ వ్యక్తులు రోజూ రెండు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తూ నెలకు సుమారు ₹1.5 లక్షల నుండి ₹2 లక్షల వరకు విద్యుత్ వినియోగం చేస్తున్నట్లు అంచనా. ఈ ఖర్చు ప్రభుత్వ ఉచిత విద్యుత్ పథకంలోనే మిళితమవుతోందని ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. మండల కేంద్రంలోని కొత్త భవన నిర్మాణాలు, ఫంక్షన్లు, వాణిజ్య సంస్థలకు ఈ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని స్థానికులు పేర్కొన్నారు. ప్రజల్లో ఆగ్రహం చెలరేగడంతో విద్యుత్ శాఖ అధికారులను వివరణ కోసం "ప్రజా జ్యోతి" సంప్రదించింది. వారు స్పందిస్తూ %-% "విషయంపై సమాచారం అందింది. సంబంధిత ప్రాంతంలో సిబ్బందిని పంపించి వాస్తవ పరిస్థితులు పరిశీలించి నివేదిక ఇవ్వమని ఆదేశించాం. ప్రభుత్వ ఉచిత విద్యుత్ పథకాన్ని దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతూ %-% "తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. రైతుల కోసం ఉన్న ఉచిత విద్యుత్‌ను వ్యవసాయ అవసరాలకే పరిమితం చేసి, నీటి వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి" అని డిమాండ్ చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 58 మందికి కోర్టు శిక్షలు



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 9. (ప్రజాజ్యోతి)** జిల్లాలో మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు ప్రత్యక్షంగానీ, పరోక్షంగానీ ప్రధాన కారణమవుతున్నారు. కొన్నిసార్లు మద్యం సేవించి వాహనం నడిపినవారు స్వయంగా ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతుండగా, ఎన్నో కుటుంబాలు దాని వల్ల రోడ్డున పడుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయమూర్తుల ఎదుట హాజరుపరచడం ద్వారా జైలు శిక్షలు లేదా జరిమానాలు విధించడం జరుగుతోంది. గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 58 మందికి శిక్షలు విధించింది: 1. దేవునిపల్లి పిఎస్ లో 10 మందికి జైలు శిక్ష (4 మందికి 2 రోజుల జైలు, 6 మందికి ఒక రోజు జైలు మరియు ₹1000 జరిమానా ఒక్కొరికి) 2.దోమకొండ పిఎస్ లో ఒక వ్యక్తికి 2 రోజుల జైలు ₹1000 జరిమానా 3. మాచారెడ్డి, కామారెడ్డి, బిక్కూరు పిఎస్ లో ఒక్కొక్కరికి 1 రోజు జైలు ₹1000 జరిమానా కామారెడ్డి: 14 మంది, రామారెడ్డి: ఒక వ్యక్తి, దేవునిపల్లి: 20 మంది, బిక్నూర్: ఒక వ్యక్తి, దోమకొండ: 6 మంది, రాజంపేట్: ఒక వ్యక్తి, సదాశివ నగర్: ఒక వ్యక్తి. మొత్తం 44 మందికి ₹1000 చొప్పున జరిమానా విధించడం జరిగింది. అని తెలిపారు.

# నీరు నిలువగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలి





**ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్, 9** ఇందల్వాయి డిస్పెన్సరీ సామాజిక ఆసుపత్రి లో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆశా కార్యకర్తల నెల వారి సమీక్ష సమావేశం లో మాట్లాడుతూ ఈ నెల కీటక జనిత వ్యాధుల గురించి మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి నీరు నిలవగల ప్రాంతాలను గుర్తించాలని, జ్వరములకు సంబంధించి రక్త పరీక్షలు కూడా చేయాలని, సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులలో ఈగలు, దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని,దోమల వల్ల కలిగే వ్యాధులైన మలేరియా డెంగ్యూ,చికున్ గున్యా,ఫైలేరియా, మెదడు వాపు లాంటి వ్యాధులు అరికట్టడానికి పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని,100 ఇండ్ల చుట్టూ గల పరిసర ప్రాంతాలలో డెమో పాస్ స్ప్రే చేయాలని, ఇంటింటికి జ్వరం సర్వే ఆశా కార్యకర్తలచే నిర్వహించాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే ఇంటింటి కార్యక్రమం యొక్క ముందస్తు ప్రణాళికలను సిద్ధంగా ఉంచుకోవాలని, లార్వా నివారణ కొరకు వాడే టెమోఫాస్ ను అందుబాటులో ఉంచుకోవాలని, డెంగ్యూ కేసు వచ్చిన గ్రామంలో నాలుగు వారాలపాటు ఇంటింటికి తిరిగి నీరు నిలవగల ప్రాంతాలను గుర్తించాలని, ఆహారం ఆరోగ్యం వాష్ చేతులు కడుక్కునే పద్ధతి ల గురించి వివరించడం జరిగింది. మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం ఉంటుందని అన్ని విటమిన్లు కలిగిన తాజా ఆకుకూరలు కూరగాయలు చిక్కుడు జాతుల గింజలు మొలకెత్తిన విత్తనాలు నారింజ, నిమ్మ విటమిన్ సీ కలిగిన పదార్థాలు, విటమిన్ డి కొరకు ఉదయం సాయంత్రం వేళ సూర్యరశ్మి తగిలేలా వ్యాయామం చేయాలని, కాల్షియం అధిక మోతాదులో గల పాలు గుడ్లు తీసుకోవాలని, రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు అయితే మునగ ఆకు,బెల్లం పల్లీలు,తాజా ఆకుకూరలు, క్యారెట్లు, బీట్రూట్ లు అధికంగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవము అయ్యేలా అందరిని ప్రోత్సహించాలని, సాధారణ ప్రసవానికి ప్రోత్సహించాలని సాధారణ ప్రసవము, శస్త్ర చికిత్స మధ్య తేడాలను తెలపాలని వివరించారు. సాధారణ ప్రసవం వలన కలిగే లాభాలు శస్త్రచికిత్స వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మరుగుదొడ్డి వాడిన తర్వాత ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని చేతులు కడుక్కునే పద్ధతులు ఆరు రకాల పద్ధతులు వాడాలని తెలిపారు. చేతులు శుభ్రంగా కడుక్కోక్కపోయినట్లైతే చేతుల ద్వారా సూక్ష్మజీవులు శరీరంలోకి ప్రవేశించి మనం తీసుకున్న ఆహారము సూక్ష్మజీవులు తినడం వల్ల పోషకాహార లోపం రక్తహీనత వస్తుందని వివరించారు. దంపుడు బియ్యం తీసుకోవడం ద్వారా విటమిన్ బి కాంప్లెక్స్ అధికంగా లభిస్తుందని పాలిష్ బియ్యం వాడరాదని తెలిపారు. సూర్యోదయానికంటే ముందే నిద్రలేచి సాధారణ వ్యాయామం నడక మంచి అలవాట్లు నేర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని వివరించారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం చేయాలని సూచించారు. మానసిక శారీరక ఆరోగ్యం కొరకు ఖచ్చితంగా శారీరక శ్రమ చేయాలని తెలిపారు. సాధారణ ప్రసవం కొరకు తగిన యోగ చేయాలని గర్భిణీ స్త్రీ లకే చేయించాలి. గర్భిణీ స్త్రీ లు పోషకాహారం తీసుకోవాలి. తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు తీసుకోవాలి. ఐరన్ ఫోలిక్‌యాసిడ్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఖచ్చితంగా గర్భిణీ స్త్రీ చేత ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు తినిపించాలని తెలిపారు. ప్రతి సోమవారం, మంగళవారం ఉమ్మడి ని ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దా %శ్రీశ్రీ% షారోన్ ప్రైస్ క్రిస్టినా, డిచ్‌పల్లి సామాజిక ఆసుపత్రి వైద్యులు దా %శ్రీశ్రీ% రాజశ్రీ, మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ , ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, దేవేందర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళా మృతి





**గాంధారి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని పెద్ద పోతంగల్ గ్రామ శివారులోని గిద్ద చెరువులో గురువారం ఉదయం ప్రమాదవశాత్తు 40 ఏళ్ల దుర్గి సాయవ్వ మృతి చెందింది. ఆమె భర్త ప్రసాద్ ఇప్పటికే రెండో వివాహం చేసుకొని నిజాంసాగర్‌లో నివసిస్తున్నాడు. సాయవ్వ గ్రామంలో ఒంటరిగా జీవించేది.గ్రామస్తుల కథనాల ప్రకారం, సాయవ్వ బహిర్భూమి/కాలకృత్యాల కోసం చెరువు దగ్గరకు వెళ్ళగా, అక్కడ పడి మృతి చెందింది. ఘటన స్థలంలో చెప్పులు, భూమి మీద గుర్తులు ఆధారంగా ఈ సంఘటన ధృవీకరించబడింది.మృతురాలి ఏకైక కూతురు సౌందర్య ఇటీవల కోటగిరి%-%పోతంగల్ గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం చేసుకున్నది. ఈ ఘటనపై ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక చికిత్స





**భిక్కనూరు, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు దివ్య ఆధ్వర్యంలో పీఎం ఎస్ఎంఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక చికిత్స అందివ్వడం జరుగుతుంది.ఒకవేళ ఎవరైనా రాని పక్షంలో ప్రతినెల తొమ్మిదవ తారీకు నాడు ప్రత్యేకంగా వైద్య చికిత్సలు అందివ్వడం జరుగుతుంది.ఇందులో భాగంగా ప్రతి నెల 9వ తారీఖున కామారెడ్డి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి గర్భిణీలను 102 వాహనంలో తీసుకెళ్లి వైద్య చికిత్సలు జరుపుతారు.ఈ సందర్భంగా వైద్యాధికారి దివ్య మాట్లాడుతూ...గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకొని, పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటూ, మెరుగైన వైద్య సేవల కొరకు ప్రతి నెల వైద్య పరీక్షలకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ, ఏఎన్ఎం రాజమణి, మాధవి ,ఆశ లు సువర్ణ ,వాణిశ్రీ పాల్గొన్నారు.

## ఘనంగా మహోనియా మాన్యవర్ కాన్షిరాం వర్ధంతి



**ఆర్మూర్, అక్టోబర్ 9(ప్రజాజ్యోతి)** ఆర్మూర్,మాన్యవర్ కాన్షిరాం 19 వ వర్ధంతి ఆర్మూర్ లోని స్థానిక డిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆఫీస్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలోవైఎస్ ఆర్మూర్ మండల్ అధ్యక్షులు పింజ సుదర్శన్, మాట్లాడుతూ కాన్షిరాం జీవితం బీసీఎస్సీఎస్టీ ల రాజకీయ రాజ్యాధికారం కొరకు పనిచేశారు ఆయన అంటే అగ్రవర్ణాల గుండెల్లో రైళ్లు పరుగెడుతాయి కాన్షిరాం,అంబేద్కర్ ఆలోచన విధానం అంటే ఏంటో దేశ ప్రజలకు చూయించాడు బీసీఎస్సీఎస్టీ బహుజన కులాలకు రాజ్యాధికారం రుచి చూయించాడు బహుజన సమాజం కోసం బీఎస్పీ పార్టీ ని ఏర్పాటు చేసి ఉత్తరప్రదేశ్ లాంటి అతి పెద్ద రాష్ట్రం లో అధికారాన్ని చేజిక్కించుకొని దేశం లోనే అతి పెద్ద జాతీయ పార్టీ గా ఎదిగించిన నాయకుడు కాన్షిరాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ జిల్లా అధ్యక్షులు ఇట్టెడ్ పేట్ లింగన్న,వేల్పూర్ మండల్ అధ్యక్షులు జిన్న ప్రభాకర్, తిరుపతి,బంటు సునీల్. మట్ట పూరుషోత్తం. తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలోని పీజీ పరీక్షల ఫీ నోటిఫికేషన్ విడుదల

**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 9 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని,పీజీ (ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్) ( ఏపీఈ %డ%ఐపిసిహెచ్ ) ఏడవ మరియు తొమ్మిదవ సెమిస్టర్ పరీక్షలు (థియరీ మరియు ప్రాక్టికల్) అక్టోబర్ / నవంబర్ – 2025 నెలలో నిర్వహించబడతాయి. ఈ పరీక్షల ఫీజు చెల్లింపు మరియు దరఖాస్తు సమర్పణకు 23.10.2025 చివరి తేదీ. ₹100/- జరిమానాతో 25.10.2025 వరకు చెల్లించాలని కంట్రోలర్ ప్రొఫెసర్ కే సంపత్ కుమార్ తెలిపారు. 1 ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ ( ఏపీఈ ) (అన్ని సబ్జెక్టులకు) ₹500 2 ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ ( ఐపిసిహెచ్ ) (అన్ని సబ్జెక్టులకు) ₹600 చెల్లించాలని పరీక్షల నియంత్రణ అధికారి తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ తెలిపారు.

### కాంగ్రెస్ నేత గాలి అనిల్ కుమార్‌కు
# అమ్మవారి ప్రసాదం అందజేత



**కొల్చారం (ప్రజాజ్యోతి)బి అక్టోబర్ 09:** సీనియర్ కాంగ్రెస్ నేత, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ ను గురువారం నాడు మండలంలోని పోతంశెట్టిపల్లి పోచమ్మ గుడి వద్ద దుర్గామాతను ప్రతిష్ఠించిన కమిటీ సభ్యులు అనిల్ కుమార్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. దసరా శుభాకాంక్షలు తెలియజేసి దుర్గామాత అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. గ్రామంలో దుర్గామాత ఉత్సవాల నిర్వహణకు గాలి అనిల్ కుమార్ 51 వేల రూపాయలు ఇచ్చారని కమిటీ సభ్యులు తెలిపారు. గాలి అనిల్ కుమార్ సహకారంతో అనేక మంది నిరుపేదలకు సేవలందిస్తున్నామని పుల్లబోయిన దుర్గేష్ తెలిపారు. కాంగ్రెస్ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గాలి అనిల్ కుమార్ ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని), పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, కమిటీ సభ్యులు గౌరీ శంకర్, యాదగిరి, ఏగొండ, నవీన్ తదితరులు ఉన్నారు.

### నవీన్ గుప్త సహకారంతో
# శివ్వంపేటలో నీటి సమస్య లేకుండా చేస్తాం
– కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్





**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 08:** మిషన్ భగీరథ పైప్ లైన్ కెనాల్ లో (కాలువ) పగిలిపోయి గత కొన్ని రోజులుగా శివ్వంపేట మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీరు నిలిచిపోయినాయి. పైపులైన్ కాలువలో ఉన్నందున వరద ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన మరమ్మతులకు సాధ్యం కావడం లేదు. శివ్వంపేట మండల కేంద్రంలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తన సొంత నిధులతో సుమారు (80000/-)ఎనభై వేల రూపాయలు వెచ్చించి బురద బాటలో గల బోరుకు (7.5) నూతన మోటారు,పది స్టేజీల నూతన పంపు,నూతన స్టార్టర్,నూతన కేబుల్ వైర్ సమకూర్చినారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో గల బోరులో మోటారు,పంపు,కేబుల్ వైరు,స్టార్టర్ పూర్తిగా చెడిపోయినందున,,,,ఎస్సీ కాలనీలో నూతన (1.5) మోటార్ సెట్,నూతన కేబుల్ వైరు,స్టార్టర్ సమకూర్చినారు,నవీన్ గుప్తా సహకారంతో రెండు మోటార్ పంపుసెట్లను పిఎన్జి యువసేన సభ్యులు దగ్గరుండి బిగింప చేసినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్ మాట్లాడుతూ పులిమామిడి నవీన్ గుప్తా సహకారంతో శివ్వంపేట మండల కేంద్రంలో నీటి సమస్య లేకుండా చేస్తామని తెలిపారు, శివంపేట గ్రామ ప్రజల నీటి సమస్యను తెలుసుకొని తన సొంత నిధులతో నూతన మోటర్లు సమకూర్చి, ఇబ్బంది తీర్చిన నవీన్ గుప్తా కు శివ్వంపేట గ్రామ ప్రజలు,ఎస్సీ కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఎస్సీ కాలనీవాసులు,పిఎన్జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# మరణించిన క్రియాశీలక సభ్యునికి ఆర్థిక చేయూత
– ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా చెక్కు అందజేత





**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 09:** ఆకస్మికంగా గుండెపోటుతో మరణించిన పి ఆర్ టి యు టి ఎస్ క్రియాశీలక సభ్యులు నర్సాపూర్ మండల అధ్యక్షులు బి లక్ష్మీనారాయణ స్కూల్ అసిస్టెంట్ హిందీ అచ్చంపేటలోని వారి ఇంటికి గురువారం వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి పెటట్ ప్రవేశ పెట్టిన సభ్యత్వంలో 200/- క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం వల్ల ఆర్థిక చేయూత ఒక లక్ష రూపాయల చెక్కును అందించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. లిపి ఆర్ టి యు సభ్యులకు ఆపన్న హస్తం అందిస్తూ ఆపదలో ఎల్లవేళలా అండగా ఉంటూ పిఆర్టి కుటుంబం అండగా ఉందనే మనోధైర్యం కల్పించడం దీని ఉద్దేశ్యం అని ఎమ్మెల్సీ పాల్ రెడ్డి పి ఆర్ టి యు తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పి ఆర్ టి యు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తాళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్ కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు స్వరూపారాణి మాజీ జిల్లా అధ్యక్షులు సబ్బాని శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి ,..గోపాల్ రెడ్డి వీరేశం .శివంపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్ రెడ్డి రాఘవేందర్ చెన్నా చందర్ మనోహరాబాద్ అధ్యక్షులు నాగరాజు , నర్సాగౌడ్ వెంకటేశ్వర్లు ఇంతియాజ్ నర్సాపూర్ మండల ప్రధాన కార్యదర్శి బిమ్లా నాయక్ మండల విద్యాధికారులు తారా సింగ్ బుచ్చా నాయక్ తదితరులు ఉన్నారు.

### బాధిత కుటుంబ సభ్యులను
# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 09:** మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన శేరి.మహబూబ్ ఇటీవల మరణించారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి గురువారం నాగ్సన్ పల్లి గ్రామానికి చేరుకొని మృతుడి భార్య రేష్మా వారి పిల్లలను పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. అధైర్యపడొద్దు అండగా ఉంటామని భరోసాను కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు



సోములు, సామెల్, మాధవ రెడ్డి, సాయి వర్ధన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అగి ఉన్న లారీని ఢీకొట్టిన బస్సు
– పలువురికి తీవ్ర గాయాలు

**కొండపాక: అక్టోబర్ 9ట ప్రజా జ్యోతి** ఊసిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రాజీవ్ రహదారిపై గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన సంఘటన కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కోరుట్ల డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు కోరుట్ల నుంచి హైదరాబాద్ దిశగా వెళుతుండగా, కుకునూరుపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో అగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు, మరో 10 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న కుకునూరుపల్లి 108 అంబులెన్స్ సిబ్బంది %-% ఈఎంటి లక్ష్మణ్, పైలట్ వంశీలు %-% ఘటనాస్థలానికి చేరుకొని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి, వారిని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# నామినేషన్ ప్రక్రియ సజావుగా జరగాలి
– ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఓటు హక్కు వినియోగించు కోవాలి – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 09:** స్థానిక సంస్థల ఎన్నికలకు నేటినుండి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ హవేలీ ఘనపూర్ మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్ ప్రక్రియ లో భాగం గా నోటీస్ ప్రదర్శించిన విధానాన్ని అలాగే హెల్ప్ డెస్క్ లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు వారి విధుల పట్ల ఉన్న అవగాహన ను కలెక్టర్ పరిశీలించారు.నామినేషన్ స్వీకరణ సమయం లో ఆర్వో, ఏ ఆర్వో ఏమేమి చెక్ చేయాలో క్షుణ్ణంగా కలెక్టర్ వివరించారు .మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే అక్కడ సంప్రదించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ జరిగే ఈ మూడు రోజులు ఉదయం 10.30 గంటల నుండి నుండి సాయంత్రం 5 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా మెదక్ జిల్లాలో మొదటి దశలో మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలో 10 మండలాల్లో ఎంపిటిసి , జడ్పీటీసీ లకు నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభం అయ్యిందన్నారు. మెదక్ జిల్లాలో 5,23,327 మంది ఓటర్లు ఉండగా అందులో 251,532 పురుషులు,271,787 మహిళ ఓటర్లు ఉన్నారు..జిల్లాలోమొత్తం 21 జడ్పీటీసీ, 190 ఎంపీటీసీ స్థానాలు ఉండగా... మొదటి దశలో మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాలలో మెదక్, హవేలీ ఘనపూర్ ,రామాయంపేట, నిజాంపేట్, పాపన్నపేట, టేక్మల్ ,అల్లదుర్గం, పెద్ద శంకరం పేట,చిన్న శంకరం పేట 10 జెడ్పీటీసీ స్థానాలు, 99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ ల ప్రక్రియ మొదలు అయ్యిందనీ తెలిపారు.ప్రతి ఒక్కరూ స్థానిక సంస్థల ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకొని రాష్ట్రంలో మెదక్ జిల్లాలో ఉన్నత స్థానంలో ఉంచాలని ఏలాంటి ప్రలోభాలకు లొగ్గకుండా ఉండాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# పోలీసు నిర్బంధాలు మాకు మా పార్టీకి కొత్త కాదు
– జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 09:** ఆర్టీసీ చార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఆర్ఎస్ 'చలో బస్‌భవన్' కార్యక్రమాన్ని చెప్పటింది . ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, మాజీ మంత్రి హరీష్ రావు ను, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను,తనతోపాటు బీఆర్ఎస్ నాయకుల ఇండ్ల ముందు భారీగా పోలీసుల మోహరింపుపై, ప్రభుత్వం పైన పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెంచిన చార్జీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా బస్సు భవన్ కు వెళ్లి ఒక వినతి పత్రం ఇద్దామని పార్టీ పిలుపునిచ్చింది. చార్జీలను వెనక్కి తీసుకోవాలని కోరాలని అనుకున్నాం.10 సంవత్సరాలలో కెసిఆర్ ప్రభుత్వంలో బస్సు చార్జీలు పెంచలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలలకి బస్సు చార్జీలు పెంచడంపై మండిపడ్డారు. ఫ్రీ బస్సు అంటూనే బస్సు చార్జీలు పెంచడం సామాన్య మానవుల పై భారం పడడం అన్యాయమని అన్నారు. చలో బస్‌భవన్ కు వెళ్లనియ్యకుండా ఆపడం కోసం ఇంతమంది పోలీసులను నాయకుల ఇంటి ముందుకు పంపారని మండిపడ్డారు. ఎన్ని రకాల కుట్రలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలను వెనక్కి తీసుకొనే దాకా నిరసన తెలుపుతూనే ఉంటామని,ఇలాంటి పోలీసు నిర్బంధాలు తమకు, బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని స్పష్టం చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెనక్కి తీసుకోవాలని బస్సు పవన్ కు వెళ్లి వినతి పత్రం అందజేస్తాం అంటే వెళ్లకుండా పొద్దున్నే నాయకుల ఇంటి ముందు పోలీసులు వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం ఇదేనా ప్రజాపాలన అంటే గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వమే చెప్పాలన్నారు.

# దేశ సేవలో ముందుండాలి
– సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ – ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు





**జహీరాబాద్, అక్టోబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్)** భారతదేశంలో పుట్టడం మన అదృష్టంగా భావించి ప్రతి ఒక్కరూ మాతృ భూమిని ప్రేమించాలని సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. ఝరాసంగం మండలం బర్దిపూర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాల భాగంగా గ్రామంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు భారతమాత, డాక్టర్ హెడ్గేవార్, గురుజీ చిత్రపటాలతో పాటు కాషాయ ధ్వజం చేత పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ ఆవిర్భ వించిందని అన్నారు. స్వామి వివేకానంద, బాల గంగాధర్ తిలక్, సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. హిందూ సమాజంలో సౌశీల్యాన్ని పెంపొందించి జాతి నిర్మాణంలో భాగస్వామ్యం కల్పించడం హెడ్గేవార్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో లక్షకు పైగా శాఖలు నిర్వహిస్తూ, తన భావజాలాన్ని దేశ వ్యాప్తంగా విస్తరింపజేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుండి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. గ్రామంలో నిర్వహించిన ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దత్తగిరి ఆశ్రమ పీఠాధి పతులు అవధూత గిరి మహారాజ్, సిద్ధేశ్వరా నందగిరి మహారాజ్, భక్తులు పాల్గొన్నారు.

# చే గువేరా యువ హృదయాలకు ఆదర్శం
– ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ ఏరియా కమిటీ




**జహీరాబాద్, అక్టోబర్ 09( ప్రజా జ్యోతి న్యూస్ )** గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేగువేరా 58 వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ ఏరియా కమిటీ ఆఫీస్ లో చేగువేరా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీ రాజేష్ మాట్లాడుతూ.. అక్టోబర్ 9, ప్రపంచ విప్లవకారుడు, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఎర్నెస్టో "చే" గువేరా యొక్క వర్ధంతి. 1967లో ఈ రోజున బొలీవియాలో ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారు. కానీ ఆయన ఆలోచనలు, సిద్ధాంతా లు, సామాజిక న్యాయం కోసం పోరాటం ఈ రోజూ ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి యువతకు స్ఫూర్తినిస్తూనే లిచే గువేరా అన్నారు. ఒక వైద్యుడిగా తన జీవితాన్ని ప్రారంభించినప్పటికీ,లాటిన్ అమెరికా ప్రపంచ వ్యాప్తంగా అణగారిన వర్గాల స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారు. క్యూబా విప్లవంలో కీలక పాత్ర పోషించిన చే, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేశారు. ఆయన జీవితం యువతకు, సమాజంలో మార్పు కోసం పని చేయాలనుకునే వారికి ఒక స్ఫూర్తిదాయక విప్లవకారుడు చే యొక్క త్యాగాన్ని, ఆదర్శా లను స్మరించుకుంటూ, సమాజంలో అసమాన తలు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని అదేవిధంగా ఆయన స్ఫూర్తితో, సమానత్వం, న్యాయం, మానవ హక్కుల యువత సమాజ మార్పు కోసం ఈ ప్రభుత్వాలపై పోరాటం చేయవలసిన అవసరం ఉందని వారన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, కృష్ణ, సాయి గౌడ్, కోటి రెడ్డి, అభి, చిన్న,రిషి, సందీప్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిలుముల సుహాసిని రెడ్డి జన్మదిన వేడుకలు





**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్9** మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం కౌడిపల్లి మండల కేంద్రం లోని ఆమె నివాసంలో కౌడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అభిమానులు భారీగా తరలివచ్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుహాసిని రెడ్డి జన్మదినం సందర్భంగా కౌడిపల్లి ప్రముఖులు నాయకులు శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి సుహాసిని రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పెద్దలు చిలుముల చిన్నంరెడ్డి . మాటూరు శాఖయ్య, చంద్రం దుర్గ గౌడ్, కౌడ శ్రీనివాస్ గుప్తా, పుండరీకం గౌడ్ ,రమేష్ గౌడ్ ,గొల్ల శ్రీనివాస్ యాదవ్ ,కూర్మ లక్ష్మణ్ ,తిరుమలేష్, వెంకటేష్ గుప్త ,గుడ్డముల వెంకటేశం , మాక్బుల్ ,వీరేశ్ గౌడ్, కిశోర్ గౌడ్,జగన్, వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

- మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్ పగడాల యాదయ్య
- రాజేంద్రనగర్‌లోని కాటేదాన్ సిఐటియు కార్యాలయంలో వాల్ పోస్టర్ విడుదల చేసిన నాయకులు



**రాజేంద్రనగర్, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్ పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ సిఐటియు కాటేదాన్ ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వాన సంఘం చైర్మన్ పగడాల యాదయ్య పాల్గొని పోస్టల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఈనెల. 26, 27 వ తేదీన ఇబ్రహీంపట్నం టౌన్ లో ఈ రాష్ట్ర మహాసభ జరుగుతుంది భారీ బహిరంగ సభ జరుగుతుంది ఈ సభలో రాష్ట్రవ్యాప్తంగా నలుమూల నుండి మధ్యాహ్న భోజన కార్మికుల పాల్గొంటారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 54 వేల పైచిలుకు కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా 25 వేల పాఠశాలలో 24 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు నుండి వండి పెడుతున్నారు. పెరిగిన ధరలతో పోలిస్తే గతంలో కేటాయించిన బడ్జెట్ సరిపోదం లేదు ధరల పెరుగుదలతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు బడిబాట పట్టించేందుకు పేద పిల్లలకు పుట్టాడు మెతుకులు పెట్టే లక్ష్యంతో 2001 లో ఈ దేశంలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైంది ఈ పథకం వల్ల దళిత గిరిజన బహుజన వెనుకబడిన తరగతులకు చెందిన బడి పిల్లలలో స్కూలు డ్రాప్లు తగ్గాయి వారి అభివృద్ధికి తోవతపడుతుంది చాలు చాలని వేతనాలతో కార్మికులు జీవితాలు వెల్లబుద్దిస్తున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం నిరంతరం సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతున్నది కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వాళ్లకు న్యాయం జరిగే విధంగా చేకూర్చాలని అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారము 10,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న, రంగారెడ్డి జిల్లా సిఐటియు కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్, జిల్లా మధ్యాహ్న భోజన యూనియన్ ఉపాధ్యక్షుడు గణేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ శిరీష, రాధ, పరమేశ్వరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన "ఛలో బస్ భవన్" కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసులు అడ్డంకులు

- ఉదయమే మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు నివాసాన్ని పోలీసులు చుట్టుముట్టి హౌస్ అరెస్ట్ చేశారు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి) :** శాంతియుతంగా జరగాల్సిన ప్రజా కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించడం ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించిందని శంబీపూర్ రాజు తీవ్రంగా స్పందించారు. పెంచిన చార్జీలపై ప్రజలకు జవాబు చెప్పలేని ప్రభుత్వమే ఈ విధమైన అణచివేత చర్యలకు దిగుతోందని వారు విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ఛలో బస్ భవన్ కార్యక్రమం ప్రజల వాణిని వినిపించేందుకు, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన ఉద్య మం అని శంబీపూర్ రాజు తెలిపారు. అయినా పోలీసులు చేసిన హౌస్ అరెస్ట్‌తో తాము వెనక్కి తగ్గబోమని, ప్రజా హక్కుల కోసం బిఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## నగరంలో ఇమర్సివ్ స్టోర్ ప్రారంభించిన ఏఎఫ్‌సీ ఫర్నిచర్




**హైదరాబాద్, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** మాడ్యులర్, ఎర్గోనామిక్ ఆఫీస్ ఫర్నిచర్‌లో ప్రముఖ సంస్థ ఏఎఫ్‌సీ ఫర్నిచర్ సొల్యూషన్స్ తన ఆధునిక స్టోర్‌ను హైదరాబాద్ మహానగరంలో ప్రారంభించినట్లు ఏఎఫ్‌సీ ఫర్నిచర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు మానోజ్ తోమర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో ఐఐఐడి హైదరాబాద్ రీజినల్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ ఆధ్వర్యంలో స్టోర్ ప్రారంభం ద్వారా ఏఎఫ్‌సీ దక్షిణ భారత మార్కెట్లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవడమే కాకుండా, ఆధునిక, అనుకూలమైన, ప్రజాకేంద్రీకృత వర్క్‌స్పేస్ సొల్యూషన్‌లకు ప్రాధాన్య భాగస్వామిగా నిలవనుందని తెలిపారు. ఇది కార్పొరేట్ సంస్థలు, ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు, క్లయింట్లు ఏఎఫ్‌సీ యొక్క పూర్తి శ్రేణి మాడ్యులర్ ఫర్నిచర్, ప్రయోగశాలల్లో పరీక్షించిన ఎర్గోనామిక్ కుర్చీలు, సహకార ఫర్నిచర్, వినూత్న వర్క్‌స్పేస్ సొల్యూషన్‌లను రియల్ టైమ్ సెటప్‌లలో ప్రత్యక్షంగా అనుభవించేలా రూపొందించ బడిందన్నారు.

## డిసెంబర్ 5న 'బ్రాండ్ వరల్డ్ సమ్మిట్ సౌత్'ను ప్రారంభించనున్న ఈటీ




**హైదరాబాద్, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** ది ఎకనామిక్ టైమ్స్(ఈటి) బ్రాండ్ ఎక్విటీ డిసెంబర్ 5న చెన్నైలో బ్రాండ్ వరల్డ్ సమ్మిట్ సౌత్‌ను ప్రారంభించబోతున్నట్లు ఈటి వాణిజ్య విభాగ వ్యాపార అధిపతి అమిత్ కుమార్ గుప్తా గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది ఈ ప్రముఖ మార్కెటింగ్ కాన్‌క్లేవ్ యొక్క మొదటి ప్రాంతీయ ఎడిషన్ కావడం విశేషం అన్నారు. ఈ ప్రారంభ సమ్మిట్‌లో దేశంలోని ప్రముఖ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్లు, మీడియా ప్లానర్లు, బ్రాండ్ నేతలు పాల్గొని, భారతదేశపు మొత్తం ప్రకటన ఖర్చులో దాదాపు మూడవ వంతు(రూ. 50వేల కోట్లు) దోహదపడుతున్న దక్షిణ భారతదేశపు విభిన్నమైన మార్కెట్‌ను ఎలా ఉపయోగించుకోవాలి అనే ముఖ్య అంశంపై చర్చిస్తారని తెలిపారు. బ్రాండ్ వరల్డ్ సమ్మిట్ సౌత్-25 ఈవెంట్‌లో సీటీవీ, రిటైల్ మీడియా, ప్రాంతీయ కంటెంట్ స్ట్రాటజీలపై కీలక ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, వర్క్‌షాప్‌లు జరుగుతాయని పేర్కొన్నారు. భారతదేశ ఐటీ, స్టార్టప్ రంగంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, రాష్ట్రాలు ఆర్థికంగా ముందంజలో ఉన్నాయన్నారు.

## హయత్ హైదరాబాదు గచ్చిబౌలిలో 4 ఎన్‌ఓటిఈ - లైవ్ కిచెన్స్ థియేటర్ ఘనంగా ప్రారంభం





**నాలుగు ప్రత్యేక వంటశైలుల రుచుల అనుభవం**

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** హయత్ హైదరాబాదు గచ్చిబౌలిలో 4 ఎన్‌ఓటిఈను ఘనంగా ప్రారంభించింది. ఇది లైవ్ కిచెన్స్ థియేటర్‌గా రూపొందించిన ప్రత్యేక రెస్టారెంట్. ఇక్కడ వంటగదులు ఒక థియేటర్‌లా ప్రదర్శించబడతాయి, ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధ వంటకాల సంప్రదాయాలను అతిథులు ప్రత్యక్షంగా అనుభవించవచ్చు. అతిథులు రెస్టారెంట్ లోపల లేదా బయట కూర్చుని, ప్రతి షో కిచెన్ నుండి వంటకాలను ఆర్డర్ చేసుకుని, వైవిధ్యభరిత రుచుల అనుభవాన్ని పొందవచ్చు. ఇది వైవిధ్యభరితమైన, నూతనతతో కూడిన, ప్రపంచ రుచుల సంగమాన్ని అనుభవించే ప్రత్యేక అవకాశం ఇస్తుంది. 4 ఎన్‌ఓటిఈ ఒకే స్థలంలో నాలుగు ప్రత్యేక కిచెన్స్‌ను ఆతిథ్యమిస్తుంది నార్త్ ఇండియన్, ఓరియెంటల్, తెలుగు రుచులు, మరియు యూరోపియన్. అతిథులు లైవ్ కిచెన్ ప్రదర్శనలను ఆస్వాదించవచ్చు, ప్రతి వంటకం వారి ముందు తయారుచేయబడుతుంది, దీనివల్ల ప్రతి రుచి ఉత్సాహభరితంగా, ఆనందకరంగా, థియేటర్ అనుభవంగా మారుతుంది.

రెస్టారెంట్ ప్రతి సందర్భానికి సరిపోయే విధంగా రూపొందించబడింది - ఇది ప్రతి ఉత్సవం, సమావేశం లేదా ప్రత్యేక సందర్భానికి సౌకర్యవంతమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ప్రతి ప్రాంతం సౌకర్యం, సంభాషణ మరియు అనుసంధానాన్ని ప్రేరేపిస్తుంది. ఫ్యామిలీ, కార్పొరేట్ గ్రూపులు, స్నేహితుల సమూహాలందరికీ ఇది సరైన రెస్టారెంట్, ఇక్కడ వారు ఆహ్లాదకరంగా కలుసుకుని, రుచులను ఆస్వాదించవచ్చు. పియుష్ శర్మ, డైరెక్టర్ ఆఫ్ ఫుడ్ & బివరేజ్, హయత్ హైదరాబాదు గచ్చిబౌలి, మాట్లాడుతూ...4 ఎన్‌ఓటిఈ కేవలం రెస్టారెంట్ కాదు.

ఇది లైవ్ కిచెన్స్, క్యూరేటెడ్ , ఆత్మీయ అనుభూతి కలిగించే స్థలాలు, ఆకర్షణీయమైన వాతావరణం-మరచిపోలేని రుచుల అనుభవాన్ని సృష్టించే ప్రత్యేక రెస్టారెంట్. ప్రపంచవ్యాప్తంగా మరియు హైదరాబాదీ అతిథులను వైవిధ్యమైన రుచులను ఆస్వాదించడానికి, లైవ్ కిచెన్ థియేటర్‌ను అనుభవించడానికి, స్మరణీయ క్షణాలను పంచుకోవడానికి ఆహ్వానిస్తున్నాం.

## పండుగ సీజన్‌లో మెన్ ఆఫ్ ప్లాటినం ఎంఎస్ ధోని సిగ్నేచర్ ఎడిషన్ కోసం షాపింగ్






**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) ఇండియా అందించే మెన్ ఆఫ్ ప్లాటినం బ్రాండ్ ఈ పండుగ సీజన్‌లో ఎంఎస్ ధోని సిగ్నేచర్ ఎడిషన్‌తో తిరిగి వచ్చింది - ఇది ఆధునిక ఐకాన్ శాశ్వత వార సత్వాన్ని ప్రతిబింబించే ఆభరణాల శ్రేణి. విలువైన ఆభరణాలలో స్వచ్ఛత అత్యున్నత ప్రమాణాలలో ఒకటైన 95% స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడిన ప్లాటినం సహజంగా తెల్లగా ఉంటుంది. కోలుకునే తత్వం, ప్రశాంతత, నిశ్శబ్ద విశ్వాసం. ఈ కలెక్షన్‌లో కొత్తగా చేర్చబడినవి ధోని ప్రయాణం, విలక్షణమైన శైలి భావన నుండి ప్రేరణ పొందాయి. అనుబంధం, బలాన్ని సూచించే స్కల్ప్చరల్ లింక్ బ్రాస్‌లెట్స్ మొదలుకొని కచ్చితత్వం, సూక్ష్మ నైపుణ్యాన్ని ప్రతిబింబించే డ్యూయల్-టోన్ పీసెస్ వరకు, ఈ డిజైన్లు మినిమలిస్ట్‌గా ఉన్నప్పటికీ స్టేట్‌మెంట్ మేకింగ్‌గా ఉంటాయి. క్లీన్ లైన్స్, పర్పస్‌ఫుల్ డిటేల్స్, ధోని సంతకం స్పష్టమైన చెక్కడం ఈ కలెక్షన్ లోని ప్రతి పీస్ ను కూడా వాటి అంతర్గత గొప్పతనానికి గుర్తుగా చేస్తాయి. లోతైన ప్రతీకవాదంతో సౌందర్య శుద్ధీకరణను మిళితం చేసే సామర్థ్యం ఈ కలెక్షన్‌ను మిగితా వాటితో విభిన్నంగా ఉంచుతుంది. ఇవి కేవలం శైలి కోసం ధరించే ఆభరణాలు కాదు, అవి వేటిని సూచిస్తాయి అనే వాటి కోసం. ఎంఎస్ ధోని సిగ్నేచర్ ఎడిషన్ సొగసైనదిగా ఉన్నట్లే ఇవి కూడా జీవించే విలువల వ్యక్తిగత జ్ఞాపికగా అర్థవంతంగా ఉంటాయి. ఈ సీజన్‌లో, మెన్ ఆఫ్ ప్లాటినం మరో ప్రత్యేకతను జోడిస్తుంది. ఈ కలెక్షన్ నుండి ప్రతి కొనుగోలుతో, వినియోగదారులు జీవితంలో ఒక్కసారే లభించే అవకాశాన్ని గెలుచుకునే అవకాశం ఉంది - 2026 ప్రారంభంలో ముంబైలో జరగనున్న ఎంఎస్ ధోనితో ఒక ప్రత్యేకమైన మీట్ అండ్ గ్రీట్ లో పాల్గొనే అవకాశం. ఈ యాక్టి వేషన్ సెప్టెంబర్ 18 నుండి నవంబర్ 16, 2025 వరకు ఎంపిక చేసిన రిటైల్ స్టోర్‌లలో నడుస్తుంది, అభిమానులకు తమ ఆరాధనను వ్యక్తిగత సందర్భాలుగా మార్చుకునే అరుదైన అవకాశాన్ని అందిస్తుంది. ప్లాటినం గ్రిడ్ బ్రాస్‌లెట్ ఈ డ్యూయల్ టోన్ కాడాలో సొగసు, బలాన్ని కలుస్తుంది. పక్కన రోజ్ గోల్డ్ యాక్సెంట్స్‌తో కూడిన అధునాతన గ్రిడ్ నమూనాను కలిగి ఉంటుంది. ఈ కాడా 95% స్వచ్ఛమైన ప్లాటినంతో తయారు చేయబడింది, ఈ లోహం ఏళ్ల తరబడి ధరించినప్పటికీ దాని బలం స్థిరంగా ఉంటుంది. ఈ లక్షణం దాన్ని చాలా అరుదైనదిగా చేస్తుం ది! వెనుక భాగంలో సొగసైన నల్లటి మధ్య భాగంలో ఎంఎస్ ధోని ఐకానిక్ సంతకం ఉంది. ప్లాటినంలో పోతపోయబడి దానిని ప్రేరేపించిన లెజెండ్ లాగా దృఢ నిశ్చయంతో కూడిన శాశ్వతమైన లోహం - ఈ బ్రాస్లెట్ జీవిత సవాళ్లను నిరంతరాయంగా ఎదుర్కొనే వారికోసం రూపొందించబడింది. నిజమైన గొప్పతనం లోపల నుండే వస్తుందని నిరూపిస్తుంది. ప్లాటినం క్యూబ్ ఫ్యూజన్ బ్రాస్లెట్ ఈ ఆల్టర్నేటింగ్ బ్రష్డ్ మ్యాట్ ప్లాటినం, నిగనిగలాడే రోజ్ గోల్డ్ క్యూబ్ లింక్‌లు బహుముఖ ప్రజ్ఞ, మన్నిక పరిపూర్ణ సమతుల్యతను సాధిస్తాయి. ప్లాటినంతో రూపొందించబడింది. ఏళ్ల తర బడి ధరించినా తట్టుకునే ఈ లోహం దీన్ని నిజంగా అరుదైనదిగా చేస్తుంది. ఈ బ్రాస్‌లెట్, ఎంఎస్ ధోని ఐకానిక్ సంతకం నలుపు రంగులో ప్రదర్శిస్తుంది. ఏది ఏమైనా, తాము నమ్మిన విలువలకు అనుగుణంగా, నిజాయితీగా ఉండటం మధ్య సమతుల్య తను సాధించే వారి కోసం రూపొందించబడింది. ప్లాటినం బోల్డ్ లింక్స్ బ్రాస్‌లెట్ బోల్డ్, ఇంటర్‌లాకింగ్ ప్లాటినం లింక్‌లు ఒక దృఢమైన బ్రాస్‌లెట్ ను ఏర్పరుస్తాయి. ఇది లొంగని స్థితిస్థాపకత శక్తిని ప్రతిబింబి స్తుంది. 95% స్వచ్ఛమైన ప్లాటినం నుండి రూపొందించ బడింది. ఇది కాలం గడుస్తున్నా మసకబారకుండా ఉండే లోహం. ఈ లక్షణం దీన్ని చాలా అరుదైనదిగా చేస్తుంది. ఈ బ్రాస్‌లెట్ ఎమ్మెస్ ధోని సంతకం కలిగి ఉన్న దృఢమైన క్లాస్ప్‌ను కలిగి ఉంటుంది. ఇది అతని తిరుగులేని బలాన్ని, అచంచలమైన సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ విలువలను గౌరవించే పురుషుల కోసం రూపొందించబడిన ఈ పీస్ ఎల్లప్పుడూ లోపల బలాన్ని కనుగొనడానికి వారిని ప్రేరేపిస్తుంది.

## సోషల్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న దరువు అంజన్న




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9(ప్రజాజ్యోతి) :** మానవసేవే మాధవ సేవ అన్నారు పెద్దలు కానీ నేడు సమాజంలో స్వార్థం ఎక్కువైందని మనిషిని మనిషిగా గుర్తించె రోజు లేదని అయితే దరువు అంజన్న లాంటివారు తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసి సమ సమాజ సేవ చేయడం హర్షించదగ్గ విషయమని ముఖ్యఅతిథిగా విచ్చేసిన సేవా రత్న అవార్డు గ్రహీత వడ్లకొండ వెంకట్రావు అన్నారు. ప్రసన్న ఆరోహి ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ వారు సమాజ సేవ చేసిన వారికి ఇచ్చే అవార్డును 2025 గాను దరువు అంజన్నను ఎంపిక చేశారు, హైదరాబాదులో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో దరువు అంజన్నకు ఈ అవార్డు అందజేశారు ఈ సందర్భంగా ప్రసన్న ఆరోహి ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రసన్న ఆరోహి మాట్లాడుతూ నేటి సమాజంలో అన్నదమ్ములు అక్క చెల్లెలు సైతం ఆర్థిక సంబంధాల కూపిలో మునిగిపోయి మానవ సంబంధాలు మర్చిపోతున్నారని అందుకే మేము మా సంస్థ తరపున సమాజ చేసిన వారికి, ఈ అవార్డు అందజేస్తామని ఈ సంవత్సరం దరువు అంజన్నను ఎంపిక చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ మానవ జన్మ ఎత్తినందుకు సమాజ సేవ చేయాలని అప్పుడే జన్మకు సార్థకత చేకూరుతుందని ఆయన హితువు పలికారు, ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు కళాకారులు పాల్గొని సంగీత కచేరి చేశారు.

## అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి విఘాతం

- ఉచిత బస్సు అంటూనే మరోవైపు బస్సు చార్జీలు పెంచడం తగదు - పేదలను కొట్టి పెద్దలకు లాభం చేకూర్చడమే మూసి ప్రక్షాళన
- :తెలంగాణ శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ - బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో బస్ భవన్ కార్యక్రమాన్ని ఎక్కడికి అక్కడ అడ్డుకుంటున్న పోలీసులు కిస్మత్పూర్‌లో తెలంగాణ శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ హౌస్ అరెస్ట్





**రాజేంద్రనగర్, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయని తెలంగాణ శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ అన్నారు. ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో బస్ భవన్ కార్యక్రమాన్ని ఎక్కడికి అక్కడ అడ్డుకుంటున్న పోలీసులు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ లోని తెలంగాణ శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న తమను హౌస్ అరెస్టు చేయడం భావ్యం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు పాలకులకు మంచిది కాదన్నారు ప్రజలకు మెరుగైన ఆర్టీసీ సౌకర్యాలను అందించే బదులు రేట్లు పెంచడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి పెంచిన బస్సు చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అంటూ చెబుతూనే మరోపక్క ఆర్టిసి బస్ చార్జీలు పెంచి భార్యకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి భర్త దగ్గర అధిక డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీకి ఉన్న కోట్ల ఆస్తులని అమ్మే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి వెళితే అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. మూసి ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తూ హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాల పరిధిలోని బఫర్ జోన్ లో ఉన్న రాజకీయ నాయకుల ఫామ్ హౌస్ లు మునుగుతాయని జలాశయాల్లో ఉన్న నీటిని వదిలి ఎంజీబీఎస్ బస్టాండును నీట ముంచిన సంఘటన కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. బోసి ప్రక్షాళన పేరుతో మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న భూములను అమ్మి కోట్లు సంపాదించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఈ చర్యలు మంచిది కాదని ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించుకోవాలన్నారు.

## ఇజ్జత్ నగర్ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం






**శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** ఇజ్జత్ నగర్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో గురువారం ఉదయం గర్భిణీలకు పోషక ఆహారం అందీయడం జరిగింది. ఐసిడిఎస్సి ఆధ్వర్యంలో. అంగన్వాడి. కేంద్రంలో గుడ్డు పాలు అన్నం, పోషక పదార్థాలు అందించినారు కంటిన్యూగా ఇప్పటినుండి డెలివరీ అయిన ఆరు నెలల వరకు అందిస్తారు. మెడిసిన్ ఐరన్ టాబ్లెట్స్. మంత్లీ ఇంజక్షన్లు.. ప్రతినెల చెకాపు చేసి ఆరోగ్యం పట్ల అవసరమైనటువంటి మందులను ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. నారాయణమ్మ టీచర్ ఆధ్వర్యంలో వెల్ఫేరు టి లక్ష్మి. కోమలి మేడం సందర్భంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తీ నుండి అంగన్వాడి కేంద్రానికి గర్భిణీలు పిల్లలు చాలామంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈరోజు నుంచి ప్రతి రోజు మూడు సంవత్సరాల వరకు పోషక పదార్థాలు అందిస్తామని వారు తెలిపారు.

## అక్రమ అరెస్టులు బిఆర్ఎస్ పార్టీని ఆపలేవు... అరకాల





**బాలాపూర్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి) :** అక్రమ అరె స్టులు గృహనిర్బంధాలు బిఆర్ఎస్ పార్టీని ఆపలేవని మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరకాల కామేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ చార్జీల పెంపు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన చలో బస్ భవన్ నిరసనకు ముం దస్తుగా గురువారం ఉదయం మీర్పేట్ పోలీసులు ఆయన నివాసంలో అక్రమంగా అరెస్ట్ చేశారాన్నారు. నిరసనకు ప్రభు త్వం అడ్డుపడుతుందని పెంచిన చార్జీలు వెనక్కి తీసుకునేంత వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అక్రమ అరెస్టులు గృహనిర్బంధాలు బిఆర్ఎస్ పార్టీని ఆపలేవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే బస్సు చార్జీలను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సిఎన్ఆర్ కన్వెన్షన్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ....తీగల కృష్ణారెడ్డి



**బాలాపూర్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి) :** సిఎన్ఆర్ కన్వెన్షన్ ప్రజలకు సౌకర్యవంతంగా నూతనంగా ఏర్పడడం సంతోషకరమని మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆల్మాస్గూడలో సిఎన్ఆర్ (చప్పిడి నరసింహారెడ్డి) కన్వెన్షన్ ఆయన గురువారం సిఎన్ఆర్ కన్వెన్షన్ యజమాని చప్పిడి సుభాన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్పేట్ ప్రజలకు సౌకర్యవంతంగా అన్ని రకాల కార్యక్రమాలకు ఉపయోగపడేలా సిఎన్ఆర్ కన్వెన్షన్ను స్థాపించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి, మాజీ కార్పొరేటర్ రాళ్ల గూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, చప్పిడి రాజిరెడ్డి నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీలో ఊర చెరువు సుందరీకరణ

- దూలపల్లి బిటి రోడ్డు మంజూరై తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఇఎన్‌సి నర్సింహా రెడ్డి, ఎస్.ఇ వెంకటేశ్వర్లు కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు సుందరీకరణ అలాగే దూల్లపల్లి ఎన్ టి ఆర్ విగ్రహం నుండి ఇండస్ట్రియల్ ఏరియా వరకు సరైన రోడ్డు మార్గం లేక గుంతలు ఉండటం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయాన్నీ మాజీ ఎమ్మెల్యే తెలుసుకొని బిటి రోడ్డు మంజూరు కొరకై తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఇఎన్ సి.నర్సింహా రెడ్డి, ఎస్ఇ వెంకటేశ్వర్ కలిసి దూలపల్లి ప్రజలు,వాహనదారులు పడే ఇబ్బంది తెలియజేయడం జరిగింది..అనంతరం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఇఎన్ సి నర్సింహా రెడ్డి, ఎస్ ఇ వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి తక్షణ మంజూరుకు సహకరిస్తాం అని తెలిపారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఆ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ సమావేశంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా ఇంటర్ లింకింగ్ వ్యవస్థ

**మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా దిశగా ప్రత్యామ్నాయ లైన్లు.**

**సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం**

జగిత్యాల టౌన్,అక్టోబర్ 09,ప్రజాజ్యోతి

విద్యుత్ వినియోగదారులకు మరింత నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాలో భాగంగా ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ (ప్రత్యామ్నాయ లైన్లు) ను ఏర్పాటు చేశామని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు. 33కేవీ ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ అనగా ఒక 33/11కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 33/11కేవీ సబ్ స్టేషన్ కు, అలాగే ఒక



33/11కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 132/33కేవీ సబ్ స్టేషన్ కు, ఇదే విధంగా 33కేవీ లైన్ నుండి మరొక 33కేవీ లైన్ కు మధ్య అనుసంధానంగా ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందచేయడం.ప్రకృతి వైపరీత్యాల సమయంలో,మెయింటెనెన్స్ సమయంలో ఇతర కారణాల చేత ఒక లైన్ లో లేదా సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన/నిలుపవలసిన సమయంలో ఆయా లైను లేదా సబ్ స్టేషన్ పరిధిలోగల 33/11 కేవీ ఇంటర్ లింక్ లైన్ ద్వారా విద్యుత్ సరఫరా అందించడమని పేర్కొన్నారు.దీనివలన విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు జరగకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయుటకు వీలు కలుగుతుందన్నారు.జగిత్యాల సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి 46 33/11కెవి సబ్ స్టేషన్ లో 23,33 కెవి లైన్లలో ఇంటర్ లింకింగ్ వ్యవస్థను చేపట్టడం జరిగిందని వాటిని ఏర్పాటు చేయుటకు తగిన కార్యాచరణ ప్రణాళికాతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. నిరంతర ప్రక్రియలో భాగంగా 11కెవి ఇంటర్ లింకింగ్ లైన్లలో ఇప్పటివరకు 117 ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించే దిశగా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు.

## సీనియర్ జర్నలిస్టు నారాయణకు హెల్త్ కార్డు అందించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

- **మెట్ పల్లి లోని కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి బిల్లులో రాయితీ కలిగిన హెల్త్ కార్డు**
- **సేవా దృక్పథంలో మెట్ పల్లి ప్రెస్ క్లబ్( ఐజేయు) సభ్యులు**

మెట్ పల్లి, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి:

కోరుట్లలోని 6 వార్డు ఎకిన్ పూర్ చెందిన సీనియర్ జర్నలిస్టు గోరు మంతుల నారాయణకు మెట్ పల్లి లోని కార్పొరేటర్ స్థాయి ఆసుపత్రిలో బిల్లులో రాయితీ కలిగిన హెల్త్ కార్డును గురువారం టీయూడబ్ల్యూజే( ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ ల



ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నారాయణకు గత నెలలో ఆర్థిక సాయం అందించినట్లు ఇప్పుడు ఆయనకు పట్టణంలోని ఓ కార్పొరేట్ స్థాయి ఆసుపత్రికి చెందిన బిల్లులో రాయితీగల హెల్త్ కార్డును అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహమ్మద్ అఫ్రోజ్, సహాయ కార్యదర్శి పింజారి శివ, ఈసీ మెంబర్ కుర్ర రాజేందర్ లు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

జగిత్యాల టౌన్,అక్టోబర్ 9,ప్రజాజ్యోతి

జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 2025 అక్టోబర్ 9 గురువారం రోజున సామాజిక స్వచ్ఛంద సేవా సభ్యులు పొన్నం రాజలింగం గౌడ్ సంయుక్తంగా శ్రీరాముల పల్లె మండలం గొల్లపెల్లి యందు నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం కు ముఖ్య అతిథులుగా లయన్ తాటిపాముల వినోద్ కుమార్ డీసీ,యంసీ లయన్ శ్రీరాముల సుదర్శన్ చార్టర్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.ఈ నేత్ర వైద్య శిబిరంకు పరిసర గ్రామాల ప్రజలు105 మంది హాజరు కాగా



రేకుర్తి హాస్పిటల్ టెక్నీషియన్ చింతల ప్రభాకర్ వ్యాధిగ్రస్తులను పరీక్షించగా 65 మంది ఉచిత ఆపరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి గురువారం రోజు ఉచిత రవాణా ద్వారా ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి హాస్పిటల్ కు వారిని తరలించగా. వారికి శుక్రవారం రోజున మోతే బిందు ఆపరేషన్ నిర్వహించి శనివారం రోజు శ్రీరాముల పల్లె గ్రామం కు చేర్చడం జరుగును అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ వడ్లగట్ట శంకర్ ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్ కోశాధికారి సామల శ్రీహరి లయన్ సభ్యులు దోపటి దేవదాస్, మానపురి శ్రీనివాస్, స్థానిక ఆర్ఎంపీ డాక్టర్లు ఇతర స్వచ్ఛందంగా సేవ సభ్యులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంపై వదంతులు విశ్వసించవద్దు

**ఈవో ఎల్ రమాదేవి**

వేములవాడ, అక్టోబర్10, (ప్రజాజ్యోతి):

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధిలో భాగంగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆలయ ఈవో ఎల్ రమాదేవి స్పందించారు. ఈ వార్తలన్నీ అవాస్తవమని, ఏదైనా అధికారిక ప్రకటన ఉంటే ప్రెస్ నోట్ ద్వారా తెలియజేస్తామని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఆలయంతో పాటు అనుబంధ దేవాలయమైన భీమన్న గుడిలో



అభివృద్ధి, విస్తరణ పనులు జరుగుతున్నాయని రమాదేవి పేర్కొన్నారు.

## టీఎల్ఎంలో ఎంపికైన ఎస్జీటీ శైలజకు సత్కారం





వేములవాడ, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి):

వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలో ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న సింగిరెడ్డి శైలజ జిల్లా స్థాయిలో జరిగిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేలాలో రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సదానందం, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ బన్నాజీ, పాఠశాల హెచ్ఎం వత్సల, ఉపాధ్యాయులు ఉమాదేవి, రజిత, వినయ్ కుమార్, కమలాకర్ రెడ్డి, సనాలు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో అభినందించారు.

## ఎల్లారెడ్డిపేటలో వృద్ధుడు బలవన్మరణం......

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోతు అంజయ్య 76 సంవత్సరాల వృద్ధుడు అనారోగ్యం మూత్ర సంబంధ వ్యాధులు తోపాటు ,భార్య, పెద్ద కొడుకు అనారోగ్యంతో మరణించిన సంఘటనను గుర్తు చేసుకుంటూ, ఇద్దరు కొడుకులు అమెరికాలో స్థిరనివాసంతో ఉండడంతో గత విషయాలను గుర్తు చేసుకుంటూ తీవ్ర మనస్తాపం చెంది ఇంట్లోనే బెడ్ రూమ్ లో తనకు తానుగా చీరతో దూలానికి ఉరివేసుకొని చనిపోయాడని కుటుంబీకులు



తెలిపారు ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు చేసి ప్రారంభించిన సుడా చైర్మన్

**చివరి లబ్ధి దారుడి వరకు ఇందిరమ్మ ఇండ్లిస్తాం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్, సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి)

రేకుర్తి బుడిగె జంగాల కాలనీలో పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్దారుల ఇండ్లకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇల్లిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూమి ఉన్న చివరి లబ్దిదారుని వరకు ఇండ్లు మంజూరు చేస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కరీంనగర్ నియోజకవర్గంలో ఆలస్యమైనందున అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ఇంకా పూర్తి కాలేదని మిగిలిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.భూమి పూజ చేసుకున్న లబ్ధిదారులు తూర్పలా పోచవ్వ,పర్వతం స్వప్న,కళ్లెం అంజవ్వ, చింతల లక్ష్మి.ఈ కార్యక్రమంలో అస్తపురం రమేష్, పర్వతం మల్లేశం, అస్తపురం తిరుమల,మ్యాక శ్రీనివాస్,దుబ్బుల రాజయ్య, లింగంపల్లి



లచ్చాయ్యా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎక్లాస్ పూర్ జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని రజిత

మంథని, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):

69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎక్లాస్ పూర్ జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని నారమల్ల రజిత ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి పోటీలలో అమ్మాయిల విభాగంలో 46-48 కిలోల విభాగంలో రజిత బంగారు బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికయింది. ఈనెల 10, 11, 12వ తేదీలలో హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనుటకు అర్హత సాధించిందని పాఠశాల పిడి డాక్టర్ రవి దొమ్మటి తెలియజేశారు.



రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి చైర్మన్ అభినందించారు.

## ఊసన్న పల్లె పాఠశాల విద్యార్థులకు టై బెల్టులు అందజేత

**ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 9

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్న పల్లె ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బెల్టులు టై ఐడెంటి కార్డులను ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు గురువారం రోజున అందజేశారు ఆయనను గ్రామస్తులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్



ప్రధానోపాధ్యాయురాలు నరెడ్ల సునీత ఉపాధ్యాయులు మంద శ్రీవాణి ఎడ్ల స్రవంతి మంద లక్ష్మి రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఓటు చోరీ పై పలు డివిజన్ల లో సంతకాల సేకరణ

**హాజరై మాట్లాడిన సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్ , సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి)

ఓటు చోరీ పై పలు డివిజన్లలో సంతకాల సేకరణ చేపట్టారు.





ఈ సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొన్న సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ దేశ వ్యాప్తంగా చేస్తున్న ఓటు చోరీని అరికట్టడానికి రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమంలో భాగంగా అన్ని ప్రాంతాలలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని ప్రజలు దీంట్లో భాగస్వామ్యం అవుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని అన్ని డివిజన్లలో జరుగుతుందని అనుకున్న దానికంటే ఎక్కువ ప్రజల నుంచి స్పందన వస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు.మల్కాపూర్ 16 డివిజన్ లో స్థానిక నాయకుడు బొమ్మ ఈశ్వర్ గౌడ్ మరియు డివిజన్ అధ్యక్షుడు కాశీపాక శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మడుపు మోహన్,శ్రవణ్ నాయక్, పండుగ సాయి, కొక్కు సందీప్, గొర్రె పోచమల్లు, బొమ్మ సత్యనారాయణ, తొర్తి శ్రీనివాస్, కాసారపు ఎల్లాగౌడ్, తొర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు. 20 వ ఇందిరమ్మ కాలనీ లో ఆస్తాపురం రమేష్ మరియు లత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆస్తా పురం తిరుమల, పర్వతం మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన జువ్వడి కృష్ణారావు

కోరుట్ల అక్టోబర్ 09 ప్రజాజ్యోతి

తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభవ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను ఈరోజుహైదరాబాద్ లోని సచివాలయం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు జువ్వడి కృష్ణారావు కలిశారు నియోజకవర్గం లో మొక్క జొన్నకొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించలని మంత్రి ని కోరగా వెంటనే స్పందించి న మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాం అని చెప్పారని కాబట్టి రైతులు మధ్య దళారీ లకు అమ్ముకోవద్దని త్వరలో కొనుగోలు కేంద్రాలు ప్రారంబిస్తాముఅని ప్రభుత్వకొనుగోలు కేంద్రాల్లోనే రైతులు అమ్మాలని కోరారు.

## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల టౌన్,అక్టోబర్ 9,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలో ని పొన్నాల గార్డెన్లో జగిత్యాల స్థాయి ఎస్జీఎఫ్ఐ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అత్యున్నత ప్రతిభను కనబరిచినారు.ఈ పోటీలను జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ





చంద్రశేఖర రావు ప్రారంభించారు.కరాటే కేటగిరిలో 14,17 సంవత్సరాల బాల బాలికల పోటీలు నిర్వహించగ విజేతలుగా గెలిచిన క్రీడాకారులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీల్లో ఆదివారం రోజు రామగుండంలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారు అని సెక్రటరీ చంద్రశేఖర రావు తెలిపారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు అండర్ 14గర్ల్స్ మధుమిత కాత్యాయని లాస్యశ్రీ శివాని షైమా మెహరీన్ సువంకి పాల్ అఫీరా కాణం హర్షిత రూప అండర్ 17గర్ల్స్ అవంతిక శ్రీజ హిమజ సంశయ్య కావ్య.అండర్ 14బాయ్స్ కే.సాత్విక్ ఎం.సాత్విక్ కే. రోహిత్ నవదీప్ టి.సాత్విక్,బి. శ్రీమాన్ ఎస్.హరికృష్ణ , సిహెచ్.విక్షిత్ అబ్దుల్ ముజల్.అండర్ 17 బాయ్స్ ఆర్.విష్ణు,ఎస్ రఘువర్ధన్ , కే.వరుణ్ కే.చరిత్ డి.శివ , బి.రఘురాం,ఎస్.అభిరామ్,నిశ్విత్ కుమార్,జి.శివమణి లను ఎస్జీఎఫ్ సెక్రటరీ చంద్రశేఖర రావు అభినందించారు.ఈ కార్యక్రమంలో పేట సెక్రటరీ విశ్వప్రసాద్ మాజీ ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ సీనియర్ కరాటే మాస్టర్ మర్రిపల్లి లింగయ్య ఆర్మూల పవన్ మర్రిపల్లి శ్రీనివాస్ నరేష్ ఆకాష్ తదితరులు మాస్టర్లు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం

ముస్తాబాద్: అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి )

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఏ ఎం ఆర్ గార్డెన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్



పార్టీ నాయకులతో గురువారం సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని బారాస జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తెలిపారు .
ఇట్టి కార్యక్రమం లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, మాజీ సెస్ డైరెక్టర్లు ఏనుగు విజయ రామారావు, కొమ్ము బాలయ్య, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ శీలం జనాభాయ్, మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు.మండలం లోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందించిన ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె అబ్బాస్ బేగ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి విన్నపము ఖమ్మం టౌన్ సిటీ ముస్లిం మైనార్టీల కోరిక మేరకు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం ఖమ్మం నగరంలోని పలు దిక్కుల్లో ఐదు చోట్ల కొత్త కబరస్థాన్లు ఏర్పాటుకు చుట్టూ ప్రహరీ గోడ మరియు లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కబరస్తాన్



మంజూరు చేయుటకు స్థల సేకరణ మరమ్మతులు చేయించుట నగరంలో మరొక జనాజ వాహనము మంజూరు చేయాలని కోరడం జరిగింది.మంజూరైన కబ్రస్తాన్ లకు అభివృద్ధి పరుచుటకు నిధులు మంజూరు వెంటనే చేయాలని కోరడం జరిగింది. ఆగిన పనులను త్వరగా పూర్తి చేయించుట తమరిని వేడుకుంటున్నాము.కావున ఖమ్మం మైనార్టీల తరఫున అభివృద్ధిని కోరుతూ మా యొక్క మనవి.ఈ కార్యక్రమంలో సయ్యద్ ఫరీద్ ఖాద్రి,మొహమ్మద్ ముక్రాం ఖాన్,షేక్ మజీద్ భాయ్, సయ్యద్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు

## అక్టోబర్ 23 లోపు మ్యానువల్ స్కావెంజర్స్ పై అభ్యంతరాలు అందించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక అక్టోబర్ 23 లోపు మ్యానువల్ స్కావెంజర్స్ పై అభ్యంతరాలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సుప్రీం కోర్టు ఉత్తర్వులు, భారత ప్రభుత్వం జారీ



చేసిన మాన్యువల్ స్కావెంజర్స్ యొక్క మార్గదర్శకాలను అనుసరించి మాన్యువల్ స్కావెంజర్స్ రిహాబిలిటేషన్ చట్టం 2013 ప్రకారం మాన్యువల్ స్కావెంజర్ సర్వే కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి అధికారులు నిర్వహించిన సర్వేలో ఖమ్మం జిల్లాలో ఎటువంటి మ్యానువల్ స్కావెంజర్స్ గుర్తించలేదని తెలిసిందని దీనిపై ఏదైనా అభ్యంతరాలు ఉంటే అక్టోబర్ 23 సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్యాలయం, కలెక్టరేట్, రూమ్ నెంబర్ %ూ%-34 నందు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 23 సాయంత్రం ఐదు గంటల వరకు ఎటువంటి అభ్యంతరాలు రాకపోతే ఖమ్మం జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్ లేని జిల్లాగా ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ జన్మదిన వేడుకలు.

సత్తుపల్లి అక్టోబర్09(ప్రజా జ్యోతి)

స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ కార్యాలయంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ పుట్టినరోజు ఘనంగా




నిర్వహించారు.ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన సింగరేణి మైనారిటీ ఉద్యోగులు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు బాజీ పాషా,అజ్గర్ ఖాన్,రఫీ, యాకూబ్ షరీఫ్,అజ్గర్, ముజీర్ జానీ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతులు సీసీఐ కేంద్రాలలోనే పత్తి విక్రయాలు జరుపుకోవాలి.

కారేపల్లి, అక్టోబర్ 9,ప్రజాజ్యోతి :

సింగరేణి మండల పరిధిలోని రైతులు మండల కేంద్రంలోని సిసిఐ కేంద్రంలో పత్తి విక్రయాలు జరుపుకోవాలని, దళారుల మాటలు నమ్మి మోసపోకుండా నేరుగా సిసిఐ కేంద్రంలోనే విక్రయాలు చేసుకోవాలని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఈ .నరేష్ కుమార్ కోరారు. గురువారం మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో పలువురు రైతులకు సంబంధించిన పత్తి చేనులు పరిశీలించి, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతుగా క్వింటాకు 8110 రూపాయలు ధర ప్రకటించిందని, తేమ శాతం లేకుండా పత్తిని కేంద్రానికి తీసుకొచ్చి, వెచ్చించుకొని, నేరుగా నగదు చెల్లింపుల కోసం బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఆధార్ తో లింక్ అయ్యి ఉండాలని కోరారు. రైతులు తీసుకొచ్చే పత్తి తేమశాతం 12% ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్. శ్రీనివాసరావు, సిబ్బంది రంజిత్, మున్నేరు మధు, రవి, పలువురు రైతులు పాల్గొన్నారు.



## సర్వీస్ నౌ సర్టిఫికేషన్స్ సాధించిన 33 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రముఖ బహుళజాతి సాఫ్ట్ వేర్ సంస్థ సర్వీస్ నౌ నిర్వహించే సర్టిఫైడ్ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ సి.యస్.ఏ పరీక్షలో తమ కళాశాలకు చెందిన 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. అమెరికా కేంద్రంగా ఆటోమేటెడ్ బిజినెస్ వర్క్ ఫ్లో,ఐ.టి. సంబంధిత సేవలు అందిస్తున్న సర్వీస్ నౌ లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరచడం ద్వారా ప్రపంచ స్థాయి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందగలరని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందించి అభినందించారు.సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ ఉద్యోగాలకు ప్రముఖంగా సర్వీస్ నౌ వారి సర్టిఫైడ్ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ నే అన్ని కంపెనీలు ప్రామాణికంగా పరిగణిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. సాఫ్ట్ వేర్ రంగంలో గత 5 సంవత్సరాలుగా ఈ సర్టిఫికేషన్ పొందిన వారి కొరత ఉందని,ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ విషయాన్ని గ్రహించి తమ భవిష్యత్తును



తీర్చిదిద్దుకోవాలని సూచించారు.వాల్మార్ట్, అమెజాన్ తో పాటు వివిధ ఫార్చ్యూన్ 500 కంపెనీలు క్లయింట్ గా కలిగిన సర్వీస్ నౌ తమ కళాశాలను గుర్తించి, తమ విద్యార్థులకు సర్టిఫికేషన్ కు అవకాశం కల్పించిందని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తమ విద్యార్థులకు సర్టిఫికేషన్ సాధించటంలో తోడ్పాటును అందించిన లాజిక్ వైల్ ట్రైనింగ్ సంస్థకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె.రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్.సవిత, కోఆర్డినేటర్ డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికరమైన ఆహారము తింటే గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటారు.

కారేపల్లి, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి :

గర్భిణీ స్త్రీలు పౌష్టికరమైన ఆహారం తింటే ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ ఎన్.



దయామణి అన్నారు. సింగరేణి మండలంలోని భాగ్యనగర్ సెక్టర్లో లావుడ్యా తండా అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం సందర్భంగా సెక్టార్ స్థాయి పోషణ మాసం కార్యక్రమం గురువారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సిడిపిఓ దయామణి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూతక్కువ ఖర్చుతో దొరికే ఆహార పదార్థాల గురించి , పల్లీలు, బెల్లం, శనగలు, అటుకులు, మునగాకు, కరివేపాకు ,బచ్చలి కూర, యొక్క ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు.గర్భిణీ స్త్రీలు ఇవి తినడం వలన రక్తహీనత ఉండదనీ, కడుపులో ఉన్న శిశువుకు మెదడు బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. వంటలలోనూనె చాలా తక్కువగా వాడడం ఆరోగ్యానికి మంచిదని సూచించారు. అదేవిధంగా సెంటర్లో పోషకాహారప్రదర్శన నిర్వహించారు. పోషకార ప్రదర్శనలో పెట్టిన వంటలు ఆకుకూరచపాతి, ఆకు కూర దోశ, మునగాక పకోడీ ,మునగాకు కారం పొడి, మొలకలు, క్యారెట్, బీట్రూట్ హల్వా, ఆకుకూరలు మొదలగు వాటి గురించి ఒక్కొక్క దాని గురించి తల్లులకు సమగ్రంగా వివరించారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ దయామణి తో పాటు హెల్త్ సూపర్వైజర్ సూర్యం ,స్కూల్ హెచ్ఎం,సూపర్వైజర్ మాలతి కుమారి ,రాధ, పోషణ అభియాన్ బీసీ రమేష్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు , తదితరులు పాల్గొన్నారు.

## లోగోను ఆవిష్కరించిన డైరెక్టర్

కొత్తగూడెం సింగరేణి, ప్రజా జ్యోతి, అక్టోబర్ 9 :

సింగరేణి కార్పొరేట్ పరిధి లో గల సెంట్రల్ వర్క్ షాప్ లో ఐ లవ్ సెంట్రల్ వర్క్ షాప్ శిల్పాన్ని ఆవిష్కరించి,






అనంతరం కార్మికుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన స్టీల్ మెట్లను సింగరేణి డైరక్టర్ (ఈ%డ%ఎం) ఎం.తిరుమల రావు గారు ప్రారంభించారు. ఈ సంధర్భముగా సింగరేణి డైరక్టర్ (ఈ%డ%ఎం) ఎం.తిరుమల రావు మాట్లాడుతూ సెంట్రల్ వర్క్ షాప్ లో రూపొందించే వివిధ రకాల పరికరాలు సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి మరియు ఉత్పాదకతలో ముఖ్య పాత్ర వహిస్తున్నాయని, పెద్ద కంపనీలు సైతం చేయలేము అనే యంత్ర పరికరాలను కూడా మన సెంట్రల్ వర్క్ షాప్ లో రూపొందిస్తున్నామని, జిఎం(ఈ%డ%ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు దిశా నిర్దేశం లో మరియు ఉద్యోగులు సమిష్టి కృషితో నష్టాలలో ఉన్న సెంట్రల్ వర్క్ షాప్ ను లాభాల బాటలోకి తీసుకువచ్చారని, ఇదే విధముగా ప్రతి ఏడాది సెంట్రల్ వర్క్ షాప్ లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరిన్ని యంత్ర పరికరాలను రూపొందించాలని తెలిపారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ నిర్దేశకత్వం లో భవిష్యత్తులో కంపనీ అభివృద్ధికి బొగ్గు పై మాత్రమే ఆధారపడకుండా థర్మల్ పవర్, సోలార్ పవర్, క్రిటికల్ మినరల్స్ రంగాలలో మరియు బంగారు గనులలో అన్వేషణలో కూడా ముందుకు తీసుకివెళుతున్నారని, అదే విధముగా మనమందరం కూడా ప్రస్తుత పోటీ ప్రపంచం లో ఉత్పత్తి వ్యయం తగ్గించి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలని మరియు యంత్ర పరికరాలను రూపొందించాలని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణలో భాగముగా సెంట్రల్ వర్క్ షాప్ ప్రాంగణం లో ఆయన మొక్కను నాటారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్ (ఈ%డ%ఎం) ఎం.తిరుమల రావు గారితో పాటు జిఎం (ఈ%డ%ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు, ఏజిఎం(ఈ%డ%ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) %-%సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, ఎస్ఈ(ఈ%డ%ఎం) జి.ఉమా మహేశ్వర రావు, పిట్ సెక్రటరీలు ఎన్. రామ్ శేఖర్, కే.పరమేష్, అధికారులు, ఉద్యోగులు, అప్రెంటిస్ విద్యార్థులు మరియు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడి హుండీ లెక్కింపు రూ.41.02 లక్షల ఆదాయం

### 108 సువర్ణ పుష్పాలతో అమ్మవారికి వైభవంగా సువర్ణ పుష్పార్చన.

పాల్వంచ(రూరల్),అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):

పాల్వంచ మండలంలోని కేశవాపురం%-%జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో భక్తులు సమర్పించిన హుండీలను



గురువారం లెక్కించారు. 2025 మే 29 నుండి అక్టోబర్ 8 వరకు 133 రోజుల వ్యవధిలో హుండీల ద్వారా మొత్తం రూ. 41,02,731/- ఆదాయం వచ్చినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. అదనంగా విదేశీ నోట్లు 4, విదేశీ నాణేలు 20,అలాగే బంగారం 120 గ్రాములు,వెండి 2 కిలోలు 600 గ్రాములు కూడా లభించాయి. ఈ హుండీ లెక్కింపును దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకుడు పి.భేల్సింగ్ పర్యవేక్షించగా,దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్.రజనీకుమారి,ధర్మకర్తల మండలి సభ్యులు,కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్ %డ% సిబ్బంది,పోలీస్ శాఖ సిబ్బంది, వివిధ సేవా సంస్థల ప్రతినిధులు మరియు దేవస్థాన సిబ్బంది సహా మొత్తం 150 మంది పాల్గొన్నారు. అదేవిధంగా



గురువారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో సువర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు.అర్చకులచే హారతి,మంత్రపుష్పం,నివేదన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించగా,భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి,ధర్మకర్తల మండలి సభ్యులు,దేవస్థాన సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## టేకులపల్లి గురుకుల పాఠశాల ఎక్కడ.?

### గురుకుల పాఠశాల ఖమ్మంలో ఎందుకు నడుస్తుంది.?

టేకులపల్లి,అక్టోబర్09,ప్రజాజ్యోతి:

టేకులపల్లి మండలంలో టేకులపల్లి గురుకుల పాఠశాల ఎక్కడ అని, గురుకుల పాఠశాల ఖమ్మంలో ఎందుకు నడుస్తుందని సేవాలాల్ సేన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రశ్నించారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల విద్యాలయం,టేకులపల్లి మండలంలో ప్రభుత్వం 2014 సంవత్సరంలో మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ పాఠశాలకు ఇప్పటి వరకు సొంత భవనం లేకపోవడం మాత్రమే కాకుండా టేకులపల్లి మండలంలో నడవాల్సిన ఈ పాఠశాల ప్రస్తుతం ఖమ్మం జిల్లాలోని దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నడిపిస్తున్నారని ఆరోపించారు. టేకులపల్లి మండలంలోని వెనుకబడిన తరగతుల బాలికలు తమ స్వస్థలంలోనే చదివే హక్కు కోల్పోతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు ఆగమవుతుందని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆరోపించారు. గురుకుల పాఠశాల ఖమ్మంలో నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుందని విమర్శించారు. మండల పేద ప్రజల పిల్లలకు అన్యాయం జరుగుతుందన్నారు. పై విషయాలు అన్నీ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. మండలానికి ప్రత్యేకంగా మంజూరైన గురుకుల పాఠశాల తక్షణమే స్థానికంగా తిరిగి ప్రారంభించబడాలని, అలాగే సొంత భవనం నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని యెడల సేవాలాల్ సేన విద్యార్థి విభాగం, సేవాలాల్ అన్ని విభాగాల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని, అలాగే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సేవాలాల్ సేన మండలాధ్యక్షులు కిషన్, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎఫ్ఆర్ఓ తేజస్విని

### -మృతుని కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం

పినపాక, అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):

కరకగూడెం మండలం తాటి గూడెం గ్రామంలో కొమరం నాగేశ్వరరావు అనే వ్యక్తి అనారోగ్యంతో గత 25 రోజుల నుంచి



హాస్పటల్ లో చికిత్స పొందుతూ గురువారం ఉదయం హైదరాబాదులో మృతి చెందాడు. అతనికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని వారు కూడా చిన్న పిల్లలని తెలుసుకున్న ఈ బయ్యారం అటవీ రేంజ్ ఆఫీసర్ తేజస్వి వారికి తన వంతు ఆర్థిక సహాయంగా 5వేల రూపాయల సహాయం సహాయ అధికారి సాంబశివరావు ద్వారా అందజేశారు. ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జడ్పీ సీఈవో, మణుగూరు డిఎస్పి

పినపాక, అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):

పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల 2025 నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని గురువారం జడ్పీ సీఈవో చంద్రశేఖర్, మణుగూరు డిఎస్పి రవీందర్



రెడ్డి సందర్శించారు. అక్కడ పరిస్థితిని ఎంపీడీవో సునీల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని ఎంతటి వారైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

## గజ్వేల్ ఏసీపీ నర్సింలు తొగుట మండల కేంద్రంలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఏసీపీ

తొగుట అక్టోబర్ 09, (ప్రజాజ్యోతి): జెడ్పీటీసీ, ఎంపీటీసీ ల ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ గురువారం మొదలు కావడంతో తొగుట మండల కేంద్రంలో నామినేషన్ దాఖలు కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని గజ్వేల్ ఏసీపీ నర్సింలు పరిశీలించారు. ఈ సందర్భంగా తొగుట మండల నామినేషన్ కేంద్రాన్ని గజ్వేల్ ఏసిపి నర్సింలు, తొగుట సిఐ లతీఫ్, ఎస్సై రవికాంతరావు, తొగుట ఎంపీడీవో, ఎన్నికల అధికారులతో కలిసి గురువారం పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎసిపి మాట్లాడుతూ నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, నామినేషన్ వేసే అభ్యర్థి తో పాటు మరొక ఇద్దరికి మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతి ఉంటుందనన్నారు. నామినేషన్ కేంద్రం నుండి వంద మీటర్ల దూరం అవతల వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని కోరారు.

# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో, ఏసీపీ

దౌల్తాబాద్, అక్టోబర్ 09, ప్రజాజ్యోతి: స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా సాగాలని ఆర్డీవో సదానందం అన్నారు. గురువారం దౌల్తాబాద్





మండల పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి, ఎంపిటిసి, నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సిద్దిపేట ఆర్డీవో సదానందం, గజ్వేల్ ఏసీపీ నర్సింలు ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభ్యర్థులు సమర్పిస్తున్న నామినేషన్ పత్రాలను పరిశీలించి ఎటువంటి లోపాలు లేకుండా శ్రద్ధగా స్వీకరించాలని ఆర్డీవో సదానందం సూచించారు. అంతే కాకుండా నామినేషన్ దశలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ నర్సింలు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా కొనసాగేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. తొగుట సీఐ లతీఫ్, తహశీల్దార్ చంద్రశేఖర్ రావు, ఇంచార్జ్ ఎంపీడీవో సయ్యద్ గఫూర్ ఖాద్రీ, ఎస్సై గంగధర అరుణ్ కుమార్ తదితరులున్నారు.


# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కొమురవెల్లి, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి): జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొమురవెల్లి మండల



కేంద్రంలోని నామినేషన్ దాఖలు కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు ఎంపీడీవో, ఎస్ఐ ఎల్.రాజు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. నామినేషన్ కేంద్రంలో ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఉండాలని, నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థి తో పాటు మరొక ఇద్దరికి మాత్రమే కేంద్రంలోకి అనుమతి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం పరిసర ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, వాహనాలను కేంద్రం నుండి కనీసం వంద మీటర్ల దూరంలోనే పార్క్ చేయాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

# వాహనం ఢీకొట్టి గీత కార్మికుడు మృతి



మంథని, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి): మంథని కాటారం ప్రధాన రహదారి నాగెపల్లి సమీపంలో గురువారం రాత్రి బొలెరో వాహనం ఢీకొట్టడంతో నాగెపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముక్కెర సమ్మయ్య గౌడ్ (38) మృతి చెందాడు. మంథని మండలం నాగెపెల్లి గ్రామానికి చెందిన సమ్మయ్య గౌడ్ ద్విచక్ర వాహనంపై అడవి సోమనపల్లికి వెళ్తుండగా కాటారం వైపు నుంచి వస్తున్న బొలెరో ఢీ కొట్టింది. దీంతో సమయ్య గౌడ్ అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామానికి సమీపంలో జరగడంతో తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధువులు వచ్చి కన్నీరు మున్నీరయ్యారు.

# బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ రాజకీయ డ్రామా

**హైకోర్టు స్టేతో సర్కారు కుటిలనీతి బయటపడింది**

**42 శాతం రిజర్వేషన్ ల అమలుపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదు**

**న్యాయబద్ధమైన వాటా కోసం బిజెపి పోరాటం**

**బిజెపి శాసనసభ పక్ష ఉపనేత పాయల్ శంకర్**

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 9(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్త శుద్ధి లేదని, దీనికి కోర్టు తీర్పు నిదర్శనమని ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్ అన్నా రు. జీఓ 9 పై హైకోర్టు స్టే విధిం చడంపై స్పందించిన ఎమ్మెల్యే గురువారం మీడియాతో మా ట్లాడారు. 42% బీసీ రిజర్వేష న్ లపై ఆనాడే తాను అసెంబ్లీ లో చర్చించడం జరిగిందని, రి జర్వేషన్ అమలులో ఎన్నో జా గ్రత్తలు తీసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి సూచించడం జరి గిందని గుర్తు చేశారు. బీసీ ల ను కాంగ్రెస్ మోసం చేస్తోందని, అసెంబ్లీలో చెప్పానని అయిన పట్టించుకోకుండా ప్రభుత్వం ఈ విషయాని పెడచెవిన పె ట్టిందని ధ్వజమెత్తారు. బీసీ రి జర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని, ఇలాం టి సమస్యలే మహారాష్ట్రలో, కర్ణాటకలో వచ్చిన ఉదాహర ణలు సైతం తాను అసెంబ్లీ లో జరిగిందన్నారు. 42 శాతం పేరి ట కాంగ్రెస్ బీసీ లను ఆశల ప ల్లకిలో ఊరేగించిందని, ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభు త్వం బీసీలను మోసం చేసేం దుకే కుట్ర పన్నిందని పండింద న్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి, రాజకీ య లబ్ధి పొందాలని చూసింద ని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభు త్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్ర యత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపు కుంటున్నారని అన్నా రు. రాష్ట్రంలో గందరగోళ పరి స్థితికి కారణం కాంగ్రెస్ ప్రభు త్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వర కు బీసీల పక్షాన తాముండి పో రాడుతామని వెల్లడించారు. ఈ



కార్యక్రమంలో బిజెపి నా యకులు లాలా మున్నా, సం తోష్, మయూర్ చంద్ర, దయా కర్, విజయ్, దినేష్ మాటోలి యా, భీమ్సేన్ రెడ్డి, రాందాస్, అశోక్, సన్నీ, విశాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ



మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

ఆదేశించారు. రోడ్ల నిర్మాణం పారదర్శకంగా, నాణ్యతతో కూడిన విధంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు, శాఖ ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్‌స్టలెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణం చేపడతామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మొదటి దశలో రూ.10,986 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు కోమటిరెడ్డి చెప్పారు. మొదటి దశ రోడ్ల నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రెండు వరుసల హ్యామ్ రోడ్లు.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం చేస్తామని వివరించారు.

# ఇజ్రాయెల్, హమాస్ శాంతి ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనినిజీటె ఃసబీపూ) 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. తాజాగా ఆ దిశగా



తొలి అడుగుపడిందని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్‌లు అంగీకరించినందుకు గర్వంగా ఉంది. ఈ నిర్ణయంతో హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ప్రకటించారు. అలాగే సోమవారం బందీలు విడుదల కావొచ్చని చెప్పారు. అలాగే ఈ విషయంపై ఫోన్ కాల్‌లో ట్రంప్ మాట్లాడుతుంటే బందీల కుటుంబాలు ఆసక్తిగా వింటున్నట్లు ఉన్న ఒక వీడియోను వైట్‌హౌస్ పోస్ట్ చేసింది. శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల పూర్తి ఉపసంహరణ, మానవత సాయానికి అనుమతి, ఖైదీల మార్పిడి చోటుచేసుకోనుందని వెల్లడించింది. ఈ ఒప్పందం వేళ.. రష్యా స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగించాలని ఐరాస పేర్కొంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు 'పీస్ ప్రెసిడెంట్' అని వైట్‌హౌస్ అభివర్ణించింది. ఆయన చేతిలో ఒక్గ ÷ల్ పట్టుకొని నడిచివస్తోన్న ఫొటోను షేర్ చేసింది. ఇదిలాఉంటే.. తనకు నోబెల్ శాంతి బహుమతిపై ఉన్న ఆశలను ట్రంప్ మరోసారి వ్యక్తంచేశారు. శాంతి బహుమతి విజేతను నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించనున్న నేపథ్యంలో దానిగురించి శ్వేతసౌధంలో రిపోర్టర్లతో మాట్లాడారు. నోబెల్ సంగతి తనకు తెలియదని, అయితే ఏడు యుద్ధాలు ఆపానని, ఎనిమిదో యుద్ధాన్ని కూడా ఆపబోతున్నట్లు చెప్పారు.

# బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు మోడీ స్వాగతం

మొదటిపేజీ తరువాయి..

ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ-స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తామూ భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్-యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.



# ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక స్టేలు ఇవ్వలేదు

న్యూఢిల్లీ,అక్టోబర్9(ప్రజాజ్యోతి): ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సుప్రీంకోర్టుగాని, హైకోర్టుగాని స్టే ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు మూడు నెలల్లోగా రాష్ట్రపతి, గవర్నర్ బిల్లుకు ఆమోదం తెలపకపోతే.. ఆమోదం పొందినట్టుగా భావించాల్సి ఉంటుందని చెప్పిందని గుర్తుచేశారు. పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్లు ఇవ్వడంతో చాలామంది నామినేషన్లు వేశారని పేర్కొన్నారు. ఎన్నికలు పెట్టకపోవడంతో పంచాయతీకి రావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రావడం లేదని స్పష్టం చేశారు. చట్టం ప్రకారం బీసీ రిజర్వేషన్లు చేశామని మల్లు రవి తెలిపారు. అసెంబ్లీలో పెట్టామని, అన్ని పార్టీలు కూడా మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. బీసీలు 56 శాతం ఉన్నారని రిపోర్ట్ వచ్చిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం 10శాతం వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిందని చెప్పారు. 50? సీలింగ్ అప్పుడే దాటిందని అన్నారు. హైకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య వ్యవస్థను పక్కన పెట్టినట్టు గుర్తించాల్సిందే అని వెల్లడించారు. రిజర్వేషన్లపై జడ్జిమెంట్ రావడం అంటే ప్రజాస్వామ్యం గురించి చాలా లోతుగా అసెంబ్లీలో, పార్లమెంట్లో చర్చ జరగాలని ఆయన సూచించారు.

న్యాయ వ్యవస్థను గౌరవిస్తున్నామని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని రక్షించే వ్యవస్థ న్యాయవ్యవస్థ అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత శాస్త్రీయంగా తెలంగాణలో కులగణన చేశారని తెలిపారు. బీసీ కులగణన ప్రతి కుటుంబ ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితులు తెలుసుకున్నారని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పు దానికి అడ్డుకట్ట వేసినట్లైందని అసహనం వ్యక్తం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించి ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపైన ఆలోచన చేస్తామని ఆయన వివరించారు.

# జూబ్లీహిల్స్‌పై బీజేపీలో బొంతు పేరు

మొదటిపేజీ తరువాయి..

ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రతిపాదించారు. బొంతు రామ్మోహన్‌ను పార్టీలోకి తీసుకుని జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని.. ఆయన కోరారు. బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల మేనేజ్‌మెంట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. బొంతు రామ్మోహన్‌కు ఃఃఎఖ బ్యాక్‌గ్రౌండ్ ఉందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు. అనంతరం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేపై అర్వింద్ స్పందించారు. బీసీలపై సీఎం రేవంత్ కపట ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. బీసీల ఆత్మగౌరవంతో రేవంత్ ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ సవరణ చేయకుండా బిల్లు ఉంటుందా..? అర్వింద్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్, రాష్ట్ర సంస్థ ఇంచార్జ్ చంద్రశేఖర్ తివారి, ఎ÷-లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిగా.. కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్‌ను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ విషయం తాజాగా.. బొంతు రామ్మోహన్



స్పందించారు. ఎంపీ అర్వింద్ మాటాలను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ నుంచి పోటీ చేస్తానన్న ప్రచారం అవాస్తవమని తేల్చిచెప్పారు. బీజేపీలో అంతర్గత చర్చకు, తనకు ఎలాంటి సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. తాను కాంగ్రెస్‌లోనే ఉన్నాను.. ఉంటాను అని బొంతు రామ్మోహన్ స్పష్టం చేశారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్ పేరును ఎంపీ ధర్మపురి అర్వింద్ బీజేపీ అభ్యర్థిగా ప్రతిపాదించారు. బొంతు రామ్మోహన్‌ను పార్టీలోకి తీసుకుని జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని.. బీజేపీ చీఫ్ రామచందర్ రావును ఆయన కోరారు. రామ్మోహన్‌కు ఎబివిపి బ్యాక్‌గ్రౌండ్ ఉందని ఎంపీ అర్వింద్ తెలిపారు. ఈ నేపథ్యంలో స్పందించిన రామ్మోహన్ అదంతా ప్రచారమని తేల్చి చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేశారు.

# 2లక్షల లంచం డిమాండ్‌తో దొరికిపోయిన తాసిల్దార్

మొదటిపేజీ తరువాయి..

మాటువేసిన ఏసీబీ అధికారులు గురువారం తహసీల్దార్ గుగులోత్ కృష్ణా , మరో ప్రైవేట్ వ్యక్తి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2 లక్షల నగదును స్వాధీనం చేసుకుని నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ సిబ్బంది లంచాలకు పాల్పడితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967